News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :89 | ఖమ్మం | శుక్రవారం, మే 16, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# చెట్లు పెంచకుంటే సీఎస్ జైలుకే!

## జులై 23 కల్లా పర్యావరణం పునరుద్ధారించాలె

## లేకుంటే కార్యదర్శులకూ జైలు తప్పదు

### కంచ గచ్చిబౌలి భూముల కేసులో సుప్రీం కోర్టు

లాంగ్ వీకెండ్ చూసి ఎందుకు మొదలు పెట్టిండ్రు

పర్యావరణానికి జరిగిన నష్టాన్ని పూడ్చాల్సిందేనని వ్యాఖ్య



హైదరాబాద్: కంచగచ్చి బౌలి భూముల కేసు విచారణ ఇవాళ సుప్రీంకోర్టులో జరిగింది. పర్యావరణానికి జరిగిన నష్టాన్ని పూడ్చాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. జూలై 23 నాటికి పర్యావరణాన్ని పునరుద్ధరించకుంటే సీఎస్ సహా కార్యదర్శులను కూడా జైలుకు పంపాల్సి ఉంటుందంటూ ఘాటైన వ్యాఖ్యలు చేసింది. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసు విచారణ చేపట్టింది. పర్యావరణ అనుమతులు తీసుకున్నారా? లేదా? అనేది స్పష్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు.

వివరాలు 2లో..



## రూ.200 కోట్లతో పర్యాటక క్షేత్రంగా కాళేశ్వరం

### మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేస్తే గోదావరి పుష్కరాలలోపు పనుల పూర్తి

### సరస్వతి పుష్కర స్నానం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

దక్షిణ కాశీగా గొప్ప చరిత్ర కలిగిన కాళేశ్వరానికి రూ.200 కోట్లు కేటాయించి ప్రముఖ పర్యాటక క్షేత్రంగా మారుస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దేవాదాయ శాఖ మంత్రి సురేఖ, శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్‌లు దేవాలయ అభివృద్ధికి మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేస్తే 2027లో జరిగే గోదావరి పుష్కరాలలోపు పనులన్నీ పూర్తి చేస్తామని, పనులకు గ్రీన్ ఛానెల్‌లో నిధులిస్తామని తెలిపారు. ఇక్కడ సరస్వతి నది పుష్కర స్నానం ఆచరించడం తనకు దక్కిన గొప్ప గౌరవమన్నారు. రానున్న మూడేళ్లలో గోదావరి, కృష్ణా నది పుష్కరాలతో పాటు మేడారం జాతరను ఘనంగా నిర్వహిస్తామని ఉద్ఘాటించారు. పుష్కర స్నానం ఆచరించడానికి గురువారం మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖతో కలిసి హెలికాప్టర్‌లో ఆయన కాళేశ్వరం చేరుకున్నారు. నది ఒడ్డున ఏర్పాటు చేసిన సరస్వతి విగ్రహాన్ని మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఆవిష్కరించారు. సీఎం, ఇతర ప్రజాప్రతినిధులకు అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులతో కలిసి ముఖ్యమంత్రి శ్రీ కాళేశ్వర, ముక్తీశ్వరస్వామి వార్లను, సరస్వతి దేవిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు

వివరాలు 2లో..

## సీఎం తప్పు ఒప్పుకోవాలి



కంచగచ్చిబౌలి భూముల విషయంలో వ్యవహరించిన తీరుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన తప్పును ఒప్పుకోవాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ భూములపై విచారణ సందర్భంగా గురువారం సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలపై ఆయన ఒక ప్రకటనలో స్పందించారు.

వివరాలు 2లో..

## ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి




ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరుతూ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. "బకాయిల చెల్లింపు విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్యపూరిత ధోరణితో లక్షల మంది పేద విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడింది. ఇంటర్, డిగ్రీ, ఇంజినీరింగ్, నర్సింగ్ సహా వేల కాలేజీలు పూర్తిగా సంక్షోభంలో

వివరాలు 2లో..

## తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, గూగుల్ క్లౌడ్ మధ్య కీలక ఒప్పందం

- రాష్ట్రంలో సైబర్ భద్రత పటిష్టతే లక్ష్యం
- సైబర్ దాడులు, ముప్పుల ముందస్తు గుర్తింపు
- పోలీసు ఐటీ మౌలిక వసతుల నిరంతర పర్యవేక్షణ
- మూడేళ్ల కాలవ్యవధితో ఎంఓయూ కుదుర్చుకున్నట్లు డైరెక్టర్ శిఖా గోయెల్ వెల్లడి




తెలంగాణ రాష్ట్రం సైబర్ భద్రతా వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఒక కీలక ముందడుగు వేసింది. అంతర్జాతీయ టెక్నాలజీ దిగ్గజం గూగుల్ క్లౌడ్‌తో ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యం ద్వారా రాష్ట్రంలో సైబర్ నేరాలను సమర్థవంతంగా ఎదుర్కోవడంతో పాటు, డిజిటల్ రక్షణ కవచాన్ని బలోపేతం చేయనున్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాలు, సైబర్ దాడుల నేపథ్యంలో వాటిని ముందస్తుగా గుర్తించి, నిరోధించడానికి

వివరాలు 2లో..

## రూ.9.04 కోట్ల నగదు.. రూ.23.25 కోట్ల ఆభరణాలు

### ఈడీ స్వాధీనం చేసుకున్న ఆభరణాలు

మహారాష్ట్రలోని వసయ్ విరార్ మున్సిపల్ కార్పొరేషన్ (వీవీఎంసీ) టౌన్‌ప్లానింగ్ డిప్యూటీ డైరెక్టర్ వైఎస్ రెడ్డి అక్రమాస్తుల బండారం బహిర్గతమైంది. బిల్డర్లతో కుమ్మక్కై కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు అనుమతులివ్వడం ద్వారా అడ్డగోలుగా సంపాదించిన ఆస్తుల దందా వెలుగులోకి వచ్చింది. ముంబయి, హైదరాబాద్‌లలో ఆయనకు సంబంధించిన 13 నివాసాల్లో బుధ, గురువారాల్లో నిర్వహించిన సోదాల్లో రూ.23.25 కోట్ల విలువైన వజ్రాభరణాలతోపాటు రూ.9.04 కోట్ల నగదును గుర్తించి స్వాధీనం

వివరాలు 2లో..




## యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న ప్రపంచ సుందరీమణులు

- అఖండ దీపారాధన మండపంలో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమానికి హాజరు
- ప్రపంచ సుందరి పోటీదారుల పర్యటనతో కట్టుదిట్టమైన భద్రత
- పోచంపల్లిని సందర్శించిన 25 ఆఫ్రికా దేశాల మిస్ వరల్డ్ పోటీదారులు



భువనగిరి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని గురువారం సాయంత్రం మిస్ వరల్డ్ పోటీదారులు దర్శించుకున్నారు. ఆలయ అతిథి గృహం నుంచి ప్రత్యేక బ్యాటరీ వాహనాల్లో కొండపైకి చేరుకున్న ఈ సుందరీమణులు, అఖండ దీపారాధన మండపంలో జరిగిన జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొన్నారు.

వివరాలు 2లో..

## తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, గూగుల్ క్లౌడ్ మధ్య కీలక ఒప్పందం

- రాష్ట్రంలో సైబర్ భద్రత పటిష్టతే లక్ష్యం
- సైబర్ దాడులు, ముప్పుల ముందస్తు గుర్తింపు
- పోలీసు ఐటీ మౌలిక వసతుల నిరంతర పర్యవేక్షణ
- మూడేళ్ల కాలవ్యవధితో ఎంఓయూ కుదుర్చుకున్నట్లు డైరెక్టర్ శిఖా గోయెల్ వెల్లడి



తెలంగాణ రాష్ట్రం సైబర్ భద్రతా వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఒక కీలక ముందడుగు వేసింది. అంతర్జాతీయ టెక్నాలజీ దిగ్గజం గూగుల్ క్లౌడ్‌తో ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యం ద్వారా రాష్ట్రంలో సైబర్ నేరాలను సమర్థవంతంగా ఎదుర్కోవడంతో పాటు,

వివరాలు 2లో..

## బస్సు కండక్టర్‌పై వైసీపీ మాజీ ఎమ్మెల్యే దాడి

- రెచ్చిపోయిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే నవాజ్ బాషా
- తన అనుచరులతో కలిసి ఓ ప్రైవేట్ బస్సు కండక్టర్‌పై దాడి
- గురువారం మదనపల్లె పట్టణంలోని బెంగళూరు బస్టాండ్‌లో ఘటన

వైసీపీ మాజీ ఎమ్మెల్యే నవాజ్ బాషా రెచ్చిపోయారు. తన అనుచరులతో కలిసి ఓ ప్రైవేట్ బస్సు కండక్టర్‌పై దాడికి పాల్పడ్డారు. గురువారం మదనపల్లె పట్టణంలోని బెంగళూరు బస్టాండ్‌లో

వివరాలు 2లో..



## టర్కీని కుదిపేసిన భూకంపం.. భయంతో పరుగులు పెట్టిన జనం




భారీ భూకంపం టర్కీని వణికించింది.టర్కీలోని సెంట్రల్ అనటోలియా ప్రాంతంలోని కోన్యా ప్రావిన్స్ లో గురువారం (మే15) సాయంత్రం శక్తివంతమైన భూకంపం సంభవిచింది. రిక్టర్ స్కేల్ పై తీవ్రత5.2గా నమోదు అయింది. ప్రజలు భయంతో పరుగులు పెట్టారు. భూకంపం కారణంగా ప్రాణనష్టం ఇంకా సమాచారం లేదు.

వివరాలు 2లో..

## రూ.4.95 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపాం

- ఏపీలో పారిశ్రామిక ప్రగతికి కొత్త ఊపు
- రూ.33 వేల కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ గ్రీన్ సిగ్నల్
- పరిశ్రమల ఆకర్షణే లక్ష్యమన్న సీఎం చంద్రబాబు

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం సచివాలయంలో జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) 6వ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సుమారు రూ. 33 వేల కోట్లకు పైగా విలువైన 19 పారిశ్రామిక ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఈ పెట్టుబడులు ప్రధానంగా ఎనర్జీ, టూరిజం, ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో రానున్నాయి.

వివరాలు 2లో..



# రూ.200 కోట్లతో పర్యాటక క్షేత్రంగా కాళేశ్వరం

- మొదటి పేజీ తరువాయి
నిర్వహించారు. పండితులు వేదాశీర్వచనం చేశారు. అక్కడే ఉన్న మాధవానంద సరస్వతితో సీఎం కాసేపు ముచ్చటించారు. ఈ పుష్కరాల్లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మహాహారతిని తిలకించి పరవశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పుష్కర ఘాట్‌లో సరస్వతీ మాత విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, చిత్రంలో ఆది శ్రీనివాస్, గండ్ర సత్యనారాయణరావు, విజయరమణారావు, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణ, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, కేఆర్ నాగరాజు, మక్కాన్‌సింగ్, అడ్లూరి లక్ష్మణ్, వేం నరేందర్‌రెడ్డి

**పుష్కరాలు నిర్వహించడం నా అదృష్టం**

"నదులు నాగరికతకు ఆనవాళ్లే కాకుండా వాటిని దేవతలుగా భావిస్తారు. తెలంగాణ ఆవిర్భావం అనంతరం తొలిసారి వచ్చిన సరస్వతి పుష్కరాలివి. ప్రభుత్వం ఇక్కడకు వస్తున్న భక్తులకు మౌలిక వసతులు కల్పిస్తోంది. పుష్కర స్నానం చేస్తే ముక్తి కలుగుతుంది. రానున్న మూడేళ్లలో ప్రముఖ నదుల పుష్కరాలను నిర్వహించడం నాకు దక్కుతున్న అదృష్టంగా భావిస్తున్నా. వాటిని ఘనంగా నిర్వహించేందుకు ఈ పుష్కరాలే పునాది.

**మంత్రి శ్రీధర్‌బాబు పాత్ర కీలకం**

కాళేశ్వర క్షేత్రం కొలువై ఉన్న మంథని నియోజకవర్గానికి గొప్ప చరిత్ర ఉంది. దేశ ప్రధాని పదవిని అధిష్ఠించిన పీవీ నరసింహారావు ఇక్కడి నుంచే ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. అనంతరం ఆయన వారసుడిగా అడుగుపెట్టిన శ్రీపాదరావు అసెంబ్లీలో స్పీకర్‌గా ఉండి సభను హుందాగా నడిపారు. ఆయన గొప్పతనాన్ని ఇటీవల దావోస్‌లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం అభినందించి ఆనాటి జ్ఞాపకాలను, నాతో, శ్రీధర్‌బాబుతో పంచుకున్నారు. ఆయన్ను కోల్పోవడం దురదృష్టం. మూడో తరం వారసుడిగా శ్రీధర్‌బాబు రాజకీయాల్లోకి వచ్చారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన 16, 17 నెలల్లో ఆయన హయాంలోనే రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ప్రైవేటు రంగంలో లక్ష ఉద్యోగాలను తీసుకురావడంలో ఆయన పాత్ర కీలకం. మంథని ప్రజల ప్రతిష్ఠ పెంచే విధంగా ఆయన పనిచేస్తున్నారు. ఆయన లాంటి నాయకుడు ఉండటం మీ అదృష్టం" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

సీఎం ప్రసంగం ముగిసిన వెంటనే పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం మహా హారతి క్రతువును ప్రారంభించారు. ఇటు పక్క హారతి జరుగుతుండగా గోదావరి అవతల మహారాష్ట్ర వైపు భారీగా టపాసులు కాల్చడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమం అనంతరం రహదారి మార్గంలో ముఖ్యమంత్రి, మంత్రులు హైదరాబాద్ బయల్దేరారు.

పుష్కర శోభతో పులకించిన త్రివేణి

**పుష్కర స్నానం ఆచరిస్తున్న తొగుట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి**

ప్రభాత వేళ.. శైవ సన్నిధిలోని కాళేశ్వర త్రివేణి సంగమ తీరం పుష్కర శోభతో పులకించిపోయింది. గురువారం బృహస్పతి మిథున రాశిలో ప్రవేశించగా సరస్వతి పుష్కరాలకు అంకురార్పణ జరిగింది. బహుళ తృతీయ తిథి వేళ వేదమంత్రాల సాక్షిగా పండితులు, రుత్వికులు పుష్కరునికి ఆహ్వానం పలికారు. సుముహూర్త వేళ సరిగ్గా ఉదయం 5.44 గంటలకు సరస్వతి నది పుష్కర సంరంభం ప్రారంభమైంది.. ముందుగా తొగుట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి తన శిష్యులతో కలిసి జ్ఞాన సరస్వతి ఘాట్ చేరుకున్నారు. పుష్కరుడిని ఆవాహన చేస్తూ గణపతి, పుష్కర, సరస్వతి పూజలు నిర్వహించారు. పీఠాధిపతి త్రివేణి తీర్థంలో మొదటి పుణ్యస్నానం ఆచరించి తన సత్యదండానికి పుష్కరుని జలాలతో అభిషేకం నిర్వహించారు. మంత్రి శ్రీధర్‌బాబు, శైలజారామయ్యర్ దంపతులు పూజల్లో పాల్గొని పుష్కరునికి సారె, చీర సమర్పించారు. అనంతరం నదీ జలాలతో పీఠాధిపతి కాళేశ్వరుడిని అభిషేకించారు. ఆలయంలో ద్విలింగాలకు సుమారు గంటకుపైగా విశేష పూజలు నిర్వహించారు.

# బస్సు కండక్టర్‌పై వైసీపీ మాజీ ఎమ్మెల్యే దాడి

- మొదటి పేజీ తరువాయి
ఈ ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... మదనపల్లె మండలం దొనబైలుకు చెందిన హరినాథ్ కొన్నేళ్లుగా మధుసూదన అనే ప్రైవేట్ ట్రావెల్ బస్సు కండక్టర్‌గా పనిచేస్తున్నాడు. ఆయన బస్సు బెంగళూరు నుంచి బయలుదేరి మదనపల్లెకు వచ్చే క్రమంలో మాజీ ఎమ్మెల్యే నవాజ్‌బాషాకు చెందిన బస్సును పలుమార్లు మధ్యలో ఓవర్‌టేక్ చేసుకొని వస్తోంది. గతంలోనూ పలుమార్లు ఈ రెండు బస్సుల సమయాలపై ఇరువురి మధ్య గొడవలు జరిగాయి. గురువారం మధ్యాహ్నం 1.30 గంటలకు మధుసూదన మదనపల్లెలోని బెంగళూరు బస్టాండ్‌కు చేరుకోగా ప్రయాణికులు ఎక్కుతున్నారు. దీంతో ఆగ్రహించిన మాజీ ఎమ్మెల్యే 20 మందికి పైగా తన అనుచరులతో కలిసి కండక్టర్ హరినాథ్‌పై దాడికి పాల్పడ్డారు. తన బస్సు కంటే ముందుగా ఎందుకు వస్తున్నారంటూ కొట్టినట్లు బాధితుడు తెలిపాడు. దాడిలో గాయపడిన హరినాథ్ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకుని టుటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కండక్టర్ ఫిర్యాదు మేరకు ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు మాజీ ఎమ్మెల్యే నవాజ్ బాషాతో మాట్లాడారు. ఆయనతో పాటు ఆయన అనుచరులపై కేసు నమోదు చేసినట్లు సీఐ చంద్ర వెల్లడించారు. ఇక, నవాజ్ బాషా ఇలా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు కండక్టర్‌పై దాడి చేయడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు తెలుగు రాష్ట్రాల నుంచి సరిహద్దులుగా గల రాష్ట్రాలకు ప్రతి రోజు వందల సంఖ్యలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు నడుస్తుంటాయి. ఈ నేపథ్యంలో ఆయా ట్రావెల్స్ మధ్య ఓ విధమైన పోటీ వాతావరణం ఉంటుందన్న విషయం తెలిసిందే.

# రూ.4.95 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపాం

- మొదటి పేజీ తరువాయి
వీటి ద్వారా సుమారు 35 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు దక్కుతాయని అంచనా. గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్రంపై విశ్వాసం కోల్పోయిన పారిశ్రామికవేత్తలను తిరిగి ఆకర్షించడంలో ప్రభుత్వం చేస్తున్న కృషి ఫలిస్తున్నట్లు ఈ పరిణామాలు సూచిస్తున్నాయి. గడచిన 11 నెలల కాలంలో ఎస్ఐపీబీ ఆరుసార్లు సమావేశమై, మొత్తం 76 ప్రాజెక్టులకు పచ్చజెండా ఊపింది. వీటి ద్వారా రాష్ట్రానికి రూ.4,95,796 కోట్ల పెట్టుబడులు రానుండగా, 4,50,934 మందికి ఉపాధి లభించనుంది. ఇప్పటికే కొన్ని సంస్థలు శంకుస్థాపనలు కూడా పూర్తిచేశాయి.

**6వ ఎస్ఐపీబీ ఆమోదం తెలిపిన పెట్టుబడుల వివరాలు :**

6వ ఎస్ఐపీబీ సమావేశంలో వివిధ రంగాలకు చెందిన మొత్తం 19 సంస్థలకు సంబంధించి రూ. 33,720 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. వీటి ద్వారా 34,621 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కనున్నాయి.

**ఐ అండ్ సి డిపార్ట్‌మెంట్:**

1) డెక్కన్ ఫైన్ కెమికల్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ : కుమరవరం, అనకాపల్లి జిల్లా - రూ.1,560 కోట్ల పెట్టుబడులు, 1,800 ఉద్యోగాలు

2) భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ : పాలసముద్రం, శ్రీ సత్యసాయి జిల్లా - రూ.1,400 కోట్ల పెట్టుబడులు, 800 ఉద్యోగాలు

3) పీయూఆర్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ : ఓర్వకల్, కర్నూలు జిల్లా - రూ.1,286 కోట్ల పెట్టుబడులు, 1,200 ఉద్యోగాలు

4) బ్లూ జెట్ హెల్త్ కేర్ లిమిటెడ్ : రాంబిల్లి, అనకాపల్లి జిల్లా - రూ.2,300 కోట్ల పెట్టుబడులు, 1,750 ఉద్యోగాలు

5) జుపిటర్ రెన్యూవబుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ : రాంబిల్లి, అనకాపల్లి జిల్లా - రూ.2,700 కోట్ల పెట్టుబడులు, 2,216 ఉద్యోగాలు

**టెక్స్‌టైల్ డిపార్ట్‌మెంట్:**

6) రాంభద్ర ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ : తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా - రూ.228 కోట్ల పెట్టుబడులు, 250 ఉద్యోగాలు

7) మోహన్ స్పింటెక్స్ : మాలవల్లి, కృష్ణా జిల్లా - రూ.482 కోట్ల పెట్టుబడులు, 1,525 ఉద్యోగాలు

8) ఏటీసీ టైర్స్ ఏపీ ప్రైవేట్ లిమిటెడ్ : అచ్యుతాపురం, అనకాపల్లి జిల్లా - రూ.1,779 కోట్ల పెట్టుబడులు, 600 ఉద్యోగాలు

**ఏపీఐఐసీ డిపార్ట్‌మెంట్:**

9) వింగ్‌టెక్ మొబైల్ కమ్యూనికేషన్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ : తిరుపతి జిల్లా - రూ.1,061 కోట్ల పెట్టుబడులు, 10,098 ఉద్యోగాలు

10) అలీప్ కుప్పం : చిత్తూరు జిల్లా - రూ.5 కోట్ల పెట్టుబడులు, 1,500 ఉద్యోగాలు

**ఎనర్జీ డిపార్ట్‌మెంట్:**

11) నితిన్ సాయి కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ : ఏలూరు జిల్లా - రూ.150 కోట్ల పెట్టుబడులు, 500 ఉద్యోగాలు

12) దేశ్‌రాజ్ సోలార్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ : అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలు - రూ.2,920 కోట్ల పెట్టుబడులు, 230 ఉద్యోగాలు

13) ఆంప్లస్ ఎనర్జీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ : కడప జిల్లా - రూ.3,941 కోట్ల పెట్టుబడులు, 260 ఉద్యోగాలు

14) బొండాడ ఇంజినీరింగ్ లిమిటెడ్ : అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలు - రూ.9,000 కోట్ల పెట్టుబడులు, 3,900 ఉద్యోగాలు

**టూరిజం డిపార్ట్‌మెంట్:**

15) బెంగాల్ అల్టిమేట్ రిసార్ట్స్ ఎల్ఎల్ పి: తిరుపతి - రూ.150 కోట్ల పెట్టుబడులు, 350 ఉద్యోగాలు

16) స్రవంతి హోటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ : తిరుపతి - రూ.327 కోట్ల పెట్టుబడులు, 570 ఉద్యోగాలు

17) వరుణ్ హాస్పటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ : విశాఖపట్నం - రూ.899 కోట్ల పెట్టుబడులు, 1,300 ఉద్యోగాలు

**ఐటీ డిపార్ట్‌మెంట్:**

18) డైకిన్ ఎయిర్ కండిషనింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ : శ్రీసిటీ, తిరుపతి జిల్లా - రూ.2,475 కోట్ల పెట్టుబడులు, 5,150 ఉద్యోగాలు

19) సెన్సోరెమ్ ఫోటోనిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ : కర్నూలు జిల్లా - రూ.1,057 కోట్ల పెట్టుబడులు, 622 ఉద్యోగాలు

# టర్కీని కుదిపేసిన భూకంపం.. భయంతో పరుగులు పెట్టిన జనం

- మొదటి పేజీ తరువాయి
కులుకు ఈశాన్యంగా 14 కి.మీ దూరంలో భూకంపం సంభవించిందని ఇరాన్‌కు చెందిన మెహర్ వార్తా సంస్థ తెలిపింది.

యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే ప్రకారం స్థానిక కాలమానం ప్రకారం తెల్లవారుజామున 1.51 గంటల సమయంలో 78 కిలోమీటర్ల లోతులో భూకంపం సంభవించింది. కైరో, ఈజిప్ట్, ఇజ్రాయెల్, లెబనాన్, టర్కీ, జోర్డాన్‌లలో కూడా ప్రకంపనలు సంభవించాయి. బుధవారం ఉదయం గ్రీస్‌లోని ఫ్రై సమీపంలో 6.1 తీవ్రతతో భూకంపం సంభవించిన తర్వాత ఇది జరిగింది.

గత నెలలో కూడా ఇస్తాంబుల్ తీరంలో 6.2 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఇది టర్కిష్ మహానగరంలోని స్థానికులను భయాందోళనకు గురిచేసింది. ప్రాణ నష్టం జరగలేదు. అయితే భయంతో భవనం అంతస్తుల పైనుంచి దూకి 151 మంది గాయపడ్డారు.

# సీఎం తప్పు ఒప్పుకోవాలి

- మొదటి పేజీ తరువాయి
"కంచగచ్చిబౌలి అడవుల విధ్వంసానికి కారణమైన సీఎస్‌తో పాటు పలువురు అధికారులను జైలుకు పంపించాలా అంటూ ప్రభుత్వం తరఫున వాదిస్తున్న అడ్వకేట్‌ను సుప్రీంకోర్టు హెచ్చరించింది. సీఎం రేవంత్ చేసిన తప్పులకు తెలంగాణ ప్రభుత్వ అధికారులు శిక్ష ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. ఆ భూములను అమ్మి రూ.10 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడ్డారు. ఇది ముమ్మాటికీ అవినీతి, నమ్మకద్రోహమే. కంచగచ్చిబౌలి భూములను ప్రభుత్వం కాపాడాల్సిందే. ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి బాధ్యత వహించి తప్పును ఒప్పుకోవాలి" అని కేటీఆర్ పేర్కొన్నారు.

# కంచగచ్చిబౌలిలో చెట్లు పెంచకుంటే సీఎస్ జైలుకే!

- మొదటి పేజీ తరువాయి
లాంగ్ వీకెండ్ చూసి ఎందుకు చర్యలు మొదలు పెట్టారని ధర్మాసనం మరోసారి ప్రశ్నించింది. నష్టాన్ని పూడ్చేందుకు తీసుకునే చర్యలను స్పష్టంగా చెప్పాలంది. కేంద్ర సాధికార సంస్థ దాఖలు చేసిన నివేదికపై కౌంటర్ దాఖలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది సమయం కోరారు. జూలై 23 కల్లా ఆ ప్రాంతంలో పర్యావరణాన్ని పునరుద్ధరించే చర్యలు చేపట్టాలని కోర్టు తెలిపింది. ఈ మేరకు కేసు విచారణను జులై 23కు వాయిదా వేసింది.

# యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న ప్రపంచ సుందరీమణులు

- మొదటి పేజీ తరువాయి
ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కుటుంబ సభ్యులు, జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి (ఏఈవో) భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. సుందరీమణుల పర్యటన సందర్భంగా ఆక్టోపస్, తెలంగాణ స్పెషల్ పోలీస్ దళాలు, ఆలయ ఎస్పీఎఫ్ సిబ్బంది పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

**పోచంపల్లిలో ఇక్కత్ కళావైభవం**

మరోవైపు, టూరిజం విలేజ్‌గా ప్రసిద్ధి చెందిన పోచంపల్లిని ఆఫ్రికా ఖండంలోని 25 దేశాలకు చెందిన మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించారు. గ్రామానికి విచ్చేసిన ఈ విదేశీ అతిథులకు స్థానిక ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఇక్కత్ చీరల విశిష్టతను, వాటి తయారీ విధానాన్ని సుందరీమణులు ఆసక్తిగా పరిశీలించారు. అంతేకాకుండా, కొందరు పోటీదారులు స్వయంగా మగ్గంపై చీరలు నేసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ పర్యటన ద్వారా పోచంపల్లి చేనేత కళ అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించింది.

# రూ.9.04 కోట్ల నగదు.. రూ.23.25 కోట్ల ఆభరణాలు

- మొదటి పేజీ తరువాయి
చేసుకున్నట్లు ఈడీ వర్గాలు గురువారం తెలిపాయి. పలు కీలకపత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించాయి. మహారాష్ట్రలోని మిరా భయందర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదైన పలు ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ దర్యాప్తు ఆరంభించింది. వసయ్ విరార్ సిటీ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా మురుగునీటి శుద్ధి ప్లాంట్లతోపాటు డంపింగ్‌గ్రౌండ్లకు కేటాయించిన స్థలాల్లో పలువురు బిల్డర్లు అక్రమంగా భవనాలు నిర్మించారనేది అభియోగం. 2009 నుంచి మొత్తం 41 వాణిజ్య, నివాస సముదాయ భవనాలను అక్రమంగా నిర్మించారని కేసులు నమోదయ్యాయి. వీవీఎంసీలోని కొందరు అధికారులతో కుమ్మక్కై అనుమతులు పొంది నిర్మించిన ఆ భవనాలను సాధారణ ప్రజలకు విక్రయించినట్లు దర్యాప్తులో తేలింది. వాటిని కూల్చేస్తారని తెలిసినా విక్రయించడం ద్వారా బిల్డర్లు మోసాలకు పాల్పడినట్లు గుర్తించారు. ఈ దందాలో సీతారాంగుప్తా, అరుణ్‌గుప్తా తదితరులు కీలకపాత్ర పోషించినట్లు తేలింది. వీరికి వైఎస్ రెడ్డి అక్రమంగా అనుమతులిచ్చినట్లు వెల్లడైంది. ఆ 41 భవనాలను కూల్చేయాలంటూ గతేడాది జులై 8న ముంబయి హైకోర్టు ఉత్తర్వులు జారీచేసింది. దీనిపై ఆ భవనాల్లోని కుటుంబాలు సుప్రీంకోర్టులో దాఖలు చేసిన స్పెషల్‌లీవ్ పిటిషన్ సైతం డిస్మిస్ కావడంతో గత ఫిబ్రవరి 20న వాటిని నేలమట్టం చేశారు. ఈ నేపథ్యంలో అక్రమ నిర్మాణాలకు సహకరించిన వీవీఎంసీ అధికారులపై ఈడీ మరింత లోతుగా దర్యాప్తు చేపట్టింది. వైఎస్ రెడ్డిపై నిఘా ఉంచి తాజాగా ఆయన నివాసాల్లో సోదాలు నిర్వహించింది.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

- మొదటి పేజీ తరువాయి
కూరుకుపోయాయి. గత భారాస ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. గత నాలుగేళ్లుగా రూ.8 వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. ఫీజు చెల్లించకపోతే సర్టిఫికెట్లు ఇచ్చేది లేదని ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలు తెగేసి చెప్పడంతో విద్యార్థులు అటు ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోలేక, ఇటు ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇకనైనా ఫీజు బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి" అని సంజయ్ లేఖలో పేర్కొన్నారు.

# తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, గూగుల్ క్లౌడ్ మధ్య కీలక ఒప్పందం

- మొదటి పేజీ తరువాయి
గూగుల్ క్లౌడ్ అందించే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎంతగానో ఉపకరించనుంది. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణ పోలీసు శాఖ సైబర్ రక్షణ సామర్థ్యాలు గణనీయంగా మెరుగుపడతాయని అధికారులు భావిస్తున్నారు.

గూగుల్ క్లౌడ్ సహకారంతో సైబర్ సెక్యూరిటీ వ్యవస్థలను 24 గంటలూ పర్యవేక్షించేందుకు వీలు కలుగుతుంది. అంతేకాకుండా, పోలీసు శాఖకు సంబంధించిన ఐటీ మౌలిక సదుపాయాలను నిరంతరం కనిపెట్టుకుని ఉండటం ద్వారా ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలనైనా తక్షణమే గుర్తించి, తగిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. ఇది సైబర్ బెదిరింపులను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి దోహదపడుతుంది. ఈ అవగాహన ఒప్పందం మూడేళ్ల కాలవ్యవధి కలిగి ఉంటుందని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయెల్ వెల్లడించారు.


# తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, గూగుల్ క్లౌడ్ మధ్య కీలక ఒప్పందం


- మొదటి పేజీ తరువాయి
డిజిటల్ రక్షణ కవచాన్ని బలోపేతం చేయనున్నారు.

రాష్ట్రంలో పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాలు, సైబర్ దాడుల నేపథ్యంలో వాటిని ముందస్తుగా గుర్తించి, నిరోధించడానికి గూగుల్ క్లౌడ్ అందించే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎంతగానో ఉపకరించనుంది. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణ పోలీసు శాఖ సైబర్ రక్షణ సామర్థ్యాలు గణనీయంగా మెరుగుపడతాయని అధికారులు భావిస్తున్నారు.


గూగుల్ క్లౌడ్ సహకారంతో సైబర్ సెక్యూరిటీ వ్యవస్థలను 24 గంటలూ పర్యవేక్షించేందుకు వీలు కలుగుతుంది. అంతేకాకుండా, పోలీసు శాఖకు సంబంధించిన ఐటీ మౌలిక సదుపాయాలను నిరంతరం కనిపెట్టుకుని ఉండటం ద్వారా ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలనైనా తక్షణమే గుర్తించి, తగిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. ఇది సైబర్ బెదిరింపులను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి దోహదపడుతుంది. ఈ అవగాహన ఒప్పందం మూడేళ్ల కాలవ్యవధి కలిగి ఉంటుందని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయెల్ వెల్లడించారు.

## నిస్వార్థంగా అన్నదానం చేసి దాతృత్వం చాటిన లయన్ బుడ్డ భాగ్యరాజ్





మే 15 ( సీ కే న్యూస్ ) చేగుంట:ఆన్నార్థులకు అన్నదానం చేయడం పుణ్యకార్యం అన్నదానంతో పుణ్యం, పురుషార్థం సంక్రమిస్తాయి

లయన్ బుడ్డభాగ్యరాజ్ నిస్వార్థంగా అన్నదానం చేసి దాతృత్వం చాటారు. భాగ్యరాజు జన్మదినం పురస్కరించుకొని శ్రీ షిర్డీ సాయి సేవా ట్రస్ట్ భవన్ లో గురువారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్ బుడ్డ భాగ్యరాజ్ మాట్లాడుతూ ఆన్నార్థులకు అన్నదానం చేయడం పుణ్యకార్యం అని, అన్నదానంతో పుణ్యం, పురుషార్థం, సంతోషం సంక్రమిస్తాయన్నారు. నిరుపేదల ఆకలి తీర్చడంలో ఉన్న సంతృప్తి సంతోషం మరి ఎందులోకూడా లేదని ఉద్ఘాటించారు. అంతేగాకుండా మనలో మంచి స్వభావాన్ని పెంపొందించి ధర్మాన్ని నిలబేడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ అప్సర్ భాయ్, కాంగ్రెస్ యంగ్ డైనమిక్ లీడర్ కుమ్మరి రమేష్, కిష్టాపూర్ మన్నె రవి, గరిగే నర్సింగ్ రావు, రాము, అచ్యుత్ రెడ్డి, తాటి విశ్వం, సత్యనారాయణ యాదవ్, బల్ రాంరెడ్డి, ఆకుల కుమార్,మహేష్ యాదవ్.రమేష్ శ్రీనివాస్ రవికాంత్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు .

## చెరుకు శ్రీనివాస్ రెడ్డి చొరవతో గుంతలు పూడ్చివేత

మే 5 ( సీ కే న్యూస్ )





చేగుంట:దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, చొరవతో చేగుంట మండల్ మక్కరాజ్ పెట్ రోడ్డు బిర్జి వద్ద, గుంతల మయంగా ఉన్న రోడ్డు ప్రజలకు ఎంతగానో ఇబ్బంది గా ఉన్న బీటీ రోడ్డు మక్కరాజ్ పేట, కు రోడ్డు వైపు వెళ్లే వివిధ గ్రామాలకు వెళ్లాలంటే.ఆటో లో లేదా బైక్ లపై వెళ్లాలి, బ్రిడ్జి దగ్గర ఉన్న గుంతల మయంతో తరచు ముఖ్యంగా బైక్ లపై వెళ్లే వారు అదుపు తప్పి పడిపో పోవడం జరుగుతుంది, ఆటోలో వెళ్లేవారు అక్కడికి వెళ్ళగానే ప్రజలను దింపి, మళ్లీ ముందుకు వెళ్లి వారిని ఆటోలో ఎక్కించుకొని వెళ్లేవారు, పబ్లిక్ మాట్లాడుతూ, ఈ గుంతల బారం నుండి ఎపుడు మనకు విముక్తి చెందుతుంది అని ప్రజలు చెప్పేవారు, ఈ విషయాన్ని, గమనించి, చెరుకు శ్రీనివాస్ రెడ్డికి చేరవేయడం ఎలా అనుకొని, మక్కరాజ్ రోడ్డు లో ఉన్న ఆటో యాజమాన్యం చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు చెప్పడంతో, వారు వెంటనే ఈ సమాచారాన్ని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి,సమాచారం అందించడంతో స్పందించి వెంటనే గుంతలను పూర్తి వేయించి బీటీ రోడ్డు వేయించడం జరిగింది, అందుకుగాను చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, చెరుకు శ్రీనివాస్ రెడ్డికి, కృతజ్ఞతలు తెలిపారు

## విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయడానికి యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్ - ఎంఈఓ నీరజ



మే 15 ( సీ కే న్యూస్) చేగుంట :చేగుంటలో మోడల్ స్కూల్ లో క్యాంపు ముగింపు వేడుకల్లో బహుమతులు తీసిన పరంజ్యోతి

చేగుంట.. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయడానికే ప్రభుత్వం చే యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపులు నిర్వహించినట్టు మండల విద్యాధికారి నీరజ మేడం తెలిపారు. గురువారం రోజు చేయకూడదని కేంద్రంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన యంగ్ ఇండియా సమ్మర్ ముగింపు క్యాంపులో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపులో పాల్గొన్న విద్యార్థులకు, యోగ, అల్లికలు, డాన్స్, పెయింటింగ్, నేర్చుకోవడం జరిగిందని, హాజరైన విద్యార్థులకు స్నాక్స్ అందించడం జరిగిందని, విద్యార్థుల్లో ఉన్నటువంటి సృజనాత్మకతను వెలికి తీయడానికి యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్ ఉపయోగపడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘసంస్కర్త అయిత పరంజ్యోతి పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పరంజ్యోతి మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన ఈ విధమైన క్యాంపుల్లో విద్యార్థులు పాల్గొని మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించారని ఈ క్యాంపులో నేర్చుకున్న ప్రతి ఒక్కటి ఫీచర్లో ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం రఘుపతి, ఎం ఐ ఎస్ వినోద, శిక్షకులు కరణం శ్రీదేవి, గీత, రేణుక, తదితరులు పాల్గొన్నారు

# ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా చేరుకోవాలి...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఆయిల్ పామ్ పంట సాగు లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలి
- ప్రతి వారం ఆయిల్ పామ్ సాగు తోటల ఫీల్డ్ విజిట్
- ప్రతి గ్రామంలో మరో 10 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ చేయాలి
- కొనుగోలు కేంద్రాలు, మార్కెట్ యార్డు లలో ఆయిల్ పామ్ సాగు లాభాలను వివరించాలి
- ఆయిల్ పామ్ సాగు, వ్యవసాయ శాఖ పనితీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం, మే -15:

ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయిల్ పామ్ సాగు, వ్యవసాయ శాఖ పనితీరుపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ గత 8 నెలల కాలంలో ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ దాదాపు రెండింతలు చేసుకోగలిగామని, దీనికి కృషి చేసిన అధికారులకు కలెక్టర్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం లక్ష్యాలను పూర్తి చేసిన క్లస్టర్ అధికారులను అభినందిస్తూ వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి మండలంలో అధికంగా ఆయిల్ పామ్ సాగు విస్తరణ చేసిన క్లస్టర్, తక్కువ జరిగిన క్లస్టర్ మధ్యలో గల అంతరాలను, కారణాలను తెలుసుకొని మంచి ఫలితాలు సాధిస్తున్న క్లస్టర్ లలో అనుసరిస్తున్న పద్ధతులను అందరూ పాటించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

ఆయిల్ పామ్ సాగుకు అనుకూలంగా డీడీలు తీసిన రైతులు వచ్చే వానాకాలం ఇతర పంటలు వేయకుండా జాగ్రత్త వహించాలని, వానాకాలం నుంచి డీడీలు తీసిన రైతుల పొలాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని, రైతుల దగ్గర నుంచి డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటుకు కూడా డీడీలు స్వీకరించి ఆ సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు.

ఆయిల్ పామ్ పంటకు కోతుల బెడద ఉండదని, వరదలు వచ్చినా సమస్య ఉండదని, 4 సంవత్సరాల వరకు అంతర పంటల ద్వారా ఆదాయం వస్తుందని, తర్వాత ఎకరానికి అధిక లాభాలు వస్తాయని అన్నారు. క్లస్టర్ పరిధిలో ఉన్న పెద్ద రైతులను ముందుగా సంప్రదించి వారికి ఉన్న భూమిలో కొంత భాగంలో ఆయిల్ పామ్ పంట సాగు జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.

వ్యవసాయ విస్తరణ, హార్టికల్చర్ అధికారులు రైతుల పొలాల దగ్గరికి వెళ్లి ఆయిల్ పామ్ పండిస్తున్న రైతులతో మాట్లాడించాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారి తన క్లస్టర్ లోని ప్రతి గ్రామంలో కనీసం 10 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు విస్తరించేలా చర్యలు చేపట్టాలని, మనం కేటాయించిన లక్ష్యం చాలా తక్కువగా ఉందని, దీనిని ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు.

గ్రామంలో 100 ఎకరాలలో ఆయిల్ పంట సాగు విస్తరణ జరిగితే అక్కడ కలెక్షన్ సెంటర్ కూడా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మన దేశంలో ఎక్కువ శాతం అవసరమైన వంటనూనె ఇతర దేశాల నుంచి వస్తుందని, మన రైతులు పండించే పంటకు తప్పనిసరిగా అద్భుతమైన మార్కెట్ ఉంటుందని, దీని గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు.

జిల్లాలో ఉన్న ధాన్యం, మిర్చి, పత్తి పంట కొనుగోలు కేంద్రాల వద్ద ఆయిల్ పామ్ ఫ్లెక్సీలు, వ్యవసాయ మార్కెట్ యార్డు లలో డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేసి ఆయిల్ పామ్ సాగు లాభాలను వివరించాలని కలెక్టర్ అన్నారు. మక్క, వరి, పత్తి, మిర్చి పంటలు సాగు చేయడం వల్ల వచ్చే ఆదాయం, ఆయిల్ పామ్ పంట వల్ల వచ్చే ఆదాయం వివరాలతో కరపత్రాలను ముద్రించాలని అన్నారు.

ఖమ్మం జిల్లాలో ఉన్న ఆయిల్ పామ్ సాగు తోటలను రైతులు పరిశీలించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. 40 మంది రైతులను సమీకరించి వారికి బస్సు ఏర్పాటు చేసి ఫీల్డ్ విజిట్ తీసుకుని వెళ్లాలని, మన జిల్లాలో వచ్చే వారం నుంచి రెగ్యులర్ గా ఫీల్డ్ విజిట్ జరగాలని, ప్రతి క్లస్టర్ నుంచి ఫీల్డ్ విజిట్ చేసేందుకు రైతులను గుర్తించి వివరాలు అందించాలని కలెక్టర్ తెలిపారు.

నకిలీ విత్తనాలు అమ్మే వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. మన క్లస్టర్ పరిధిలో మిర్చి క్లస్టర్ ఎన్ని ఉన్నాయో పరిశీలించి తనిఖీ చేయాలని, నర్సరీ అనుమతి ఉందా, నిబంధనలు పాటిస్తున్నారా వంటివి గమనించాలని అన్నారు.

రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా రసీదు పొందాలని, ఈ అంశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. గ్రామాలలో నివాసం ఉండే వారి వద్ద నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని అన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ ఆయిల్ పామ్, ఉద్యానశాఖ బ్రోచర్ లను ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో జిల్లా హార్టికల్చర్ సెరికల్చర్ అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, నీటిపారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఏ.ఈ.ఓలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్వేలో వెల్లడైన ప్రజా సమస్యలపై ఆందోళనలు...

ప్రభుత్వం మీద ఒత్తిడి తేవడం కోసం శనివారం కార్పొరేషన్ కార్యాలయం ముట్టడి - ప్రెస్ మీట్ లో సిపిఎం నేత వై విక్రమ్





సికె న్యూస్ ప్రతినిధి:ఖమ్మం నగరంలోని 60 డివిజన్ లలో తమ పార్టీ ఆధ్వర్యంలో గత కొద్ది రోజులుగా ప్రజా సమస్యలపై ఇంటి ఇంటికి తిరిగి సర్వే చేశామని, ప్రజలు అసంతృప్తిగా వున్న ఖమ్మం నగరం ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం కార్పొరేషన్ కార్యాలయం ముట్టడి చేస్తున్నట్లు, లబ్ధిదారులు పెద్ద ఎత్తున వచ్చి కార్యక్రమం జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్ కోరారు. గురువారం సుందరయ్య భవన్ లో జరిగిన ప్రెస్ మీట్ లో విక్రమ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సమస్యలు పరిష్కారం కాకపోవడంతో కాంగ్రెస్ కు అధికారం ఇచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 20 నెలలు అవుతున్నా నగరంలో ప్రజా సమస్యలు పరిష్కారం కాలేదు అని, ప్రజలు ఇబ్బంది పడుతున్న సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి కార్పొరేషన్ కార్యాలయం ముట్టడి చేస్తున్నట్లు తెలిపారు.

సంవత్సరాల నుండి పెండింగ్ లో వున్న అర్హత వున్నవారికి ఇంటి స్థలాలు ఇవ్వాలి... ఇందిరమ్మ 500000/-రూ:ల పథకం లో ఎటువంటి షరతులు లేకుండా ఒకేసారి ఐదు లక్షలు ఇవ్వాలి...కొత్త పింఛన్లు ఇవ్వాలి... కాంగ్రెస్ ప్రభుత్వ హామీ మేరకు పెంచి ఇవ్వాలి.... రేషన్ కార్డ్స్ వెంటనే అందజేయాలి... మహాలక్ష్మి పథకం (2500/-) వెంటనే అమల్లోకి తేవాలి...

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా (ఉపాధి హామీ) కింద సంవత్సరానికి 12 వేలు ఇవ్వాలి.... డంపింగ్ యార్డ్ సమస్యకు.. కమాన్ బజార్-గాంధీ చౌక్ మధ్య మధ్య గేట్ సమస్యకు, అలాగే సారథి నగర్ రైల్వే అండర్ బ్రిడ్జి సమస్యకు శాశ్వత, మరియు శాస్త్రీయతతో కూడిన పరిష్కారం చేయాలి....విలీన శివారు ప్రాంతాలకు అభివృద్ధి నిధులు కేటాయించాలి.... నగరంలోని ప్రధానమైన రోడ్లు... ఎన్ ఎస్ టి రోడ్, పి.ఎస్.ఆర్ రోడ్, డిపో రోడ్, రైల్వే స్టేషన్ రోడ్డు, ఖిల్లా రోడ్డు, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నుండి సరిత క్లినిక్ సెంటర్ వరకు రోడ్, పాత సిపిఐ ఆఫీసు రోడ్ , ఎన్.ఎస్.టి రోడ్, చెరువు బజార్ రోడ్, దానవాయిగూడెం రోడ్డు, ఇలా నగరంలోని ప్రధానమైన అంతర్గత రోడ్లను వెడల్పు చేయాలి.... నగరంలోని పలుచోట్ల బస్తీ దావఖానాలు ఏర్పాటు చేయాలి....త్రీ టౌన్ లో.. మినీ స్టేడియం ను ఏర్పాటు చేయాలి.... త్రీ టౌన్ మార్కెట్ వద్ద రైతులకు, కార్మికులకు ఐదు రూపాయలు భోజనం పథకం ఏర్పాటు చేయాలి..... నగరంలో వివిధ చోట్ల పార్కుల్లో ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేయాలి...వికలాంగుల కాలనీ దగ్గరలో ఉన్న ఎన్ ఎస్ పి కాలువపై బ్రిడ్జిని ఏర్పాటు చేయాలి... టేకులపల్లిలోని డబల్ బెడ్ రూమ్స్ వద్ద నుంచి ఎన్ ఎస్ పి కాలువపై బ్రిడ్జిని ఏర్పాటు చేయాలి.... నగరంలో ప్లాస్టిక్ నిషేధంపై, అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి..అంతర్గత రోడ్లకు అనుసంధానంగా సైడ్ డ్రైనేజ్ లు నిర్మించాలి... వరదలు వచ్చినప్పుడు జనవాసంలోకి వరదలు రాకుండా వుండే విధంగా నాళాలను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.. రాజీవ్ యువ వికాస్ పథకానికి సివిల్ స్కోర్ తో సంబంధం లేకుండా పథకం అమలు చేయాలి.... ఖమ్మం కేంద్రంగా యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి.... నగరంలోని ఎన్ ఎస్ పి భూములను, అలాగే ఇతర ప్రభుత్వ భూములను వివిధ %స్త్రశీ% ల పేరుతో ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.... వైరా రోడ్డులో పేషెంట్ లు కోసం ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలి...మున్నేరు వాల్ నిర్వాసితులకు, 2013 చట్ట ప్రకారం నష్టపరిహారం ఇచ్చి, వారికి తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలి... అండర్ డ్రైనేజీ వ్యవస్థకి, తగిన నిధులు కేటాయించాలి.... నగరంలో ఉన్న ప్రతి రహదారికి తక్షణమే వీధి దీపాలను, పెద్ద రహదారుల వెంట సెంట్రల్ లైటింగ్ లు ఏర్పాటు చేయాలి...బైపాస్ రోడ్ రాపర్తి బ్రిడ్జి వద్ద రెండోవ బ్రిడ్జి ఏర్పాటు చేయాలి...

ప్రజలు ప్రధానంగా పై సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు అని, ఈ సమస్యలు పరిష్కారం కోసం శనివారం జరగబోయే కార్పొరేషన్ కార్యాలయం ముట్టడి ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఏ . జబ్బర్ , దొంగల తిరుపతిరావు , ఎన్ నవీన్ రెడ్డి, ఎస్ కె మీరా సాహెబ్, భుక్యా శ్రీనువాసురావు, బోడపట్ల సుదర్శన్, బి ఉపేంద్ర, ఎస్ కె నాగులు మీరా పాల్గొన్నారు

## పోలిశెట్టి లింగన్నకు నివాళు లర్పించిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్




సీకే న్యూస్ వేములపల్లి మే15:ప్రజాకవి గాయకులు పోలిశెట్టి లింగన్న 13వ వర్ధంతి సందర్భంగ ఎమ్మెల్సీ శంకర్ నాయక్ గురువారం ఘనంగ సల్కునూర్ క్రాస్ రోడ్డు వద్ద గల లింగన్న స్తూపం వద్ద చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతు పోలిసెట్టి లింగయ్య కాంగ్రెస్ పార్టీకి తన ఆటపాటతోటి కలంతోటి ఎన్నో సేవలు అందించారన్నారు.మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ మరణించిన సమయంలో కన్నీటి నివాళులు అందుకో రాజీవ్ గాంధీ కడు పేదల జోహార్లు అందుకో అని పాట రాసిన గొప్ప ప్రజాకవి పోలిశెట్టి అని కొనియాడారు.పోలిశెట్టి ఆశయాలను సాధించాలనన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలికాంతరెడ్డి.మాజీ ఉప సర్పంచు గడ్డం శ్రీనివాస్,గుంటోజు నాగరాజు,జెర్రిపోతుల సైదులు,మాజీ వార్డు మెంబర్ అంకెపాక శ్రీనివాస్,కందుకూరి వీటి,కాంగ్రెస్ కార్యకర్తలు కళాకారులు అంకెపాక కోటేష్, బచ్చలకూరి శ్రీనివాస్,వేముల శ్రవణ్,నల్ల శ్రీనివాస్,నకిరేకంటి వేణు,బచ్చలకూరి శోభన్ బాబు, బొట్టు శ్రీనివాస్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## చంద్రుగొండ మండలంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ విస్తృత పర్యటన.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మే 15, చండుగొండ మండలంలో మంగయ్య బంజర, పోకల గూడెం మరియు రావికంపాడు గ్రామంలో గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ విస్తృతంగా పర్యటించి, గ్రామాల్లో చేపడుతున్న ఇంకుడు గుంతల నిర్మాణం, ఫారం పౌండ్స్, కమ్యూనిటీ పశుశాల నిర్మాణ పనులను పరిశీలించారు. చంద్రుగొండ మండలంలో పర్యటనలో భాగంగా ముందుగా కలెక్టర్ మంగయ్య బంజర గ్రామపంచాయతీ పరిధిలోని మాలోతు పకీరీ వ్యవసాయ క్షేత్రంలో నిర్మిస్తున్న పారం పౌండ్ పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ భూగర్భ జలాలు పెంపొందించడానికి, భవిష్యత్ తరాలకు నీటి ఎద్దటి నివారించడానికి ఫామ్ పౌండ్ నిర్మాణం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ ఫామ్ పౌండ్ నిర్మాణం ద్వారా భూగర్భ జలాల అభివృద్ధి చెందటంతో పాటు రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో కొంతమంది రైతులు ఫామ్ పౌండ్ లలో చేపల పెంపకం లో విజయం సాధించారని, అందరూ వారిని ఆదర్శంగా తీసుకొని లాభాలు గడించాలన్నారు. అనంతరం తోకల గూడెం గ్రామపంచాయతీలో ఉపాధి హామీ కూలీల ద్వారా నిర్మిస్తున్న పొలం బాటను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ పనిచేస్తున్న కూలీలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ కూలీలకు అవసరమైన పలుగులు, పారలు అందజేస్తామన్నారు. కూలీలతో ముచ్చటిస్తూ వారితో పాటుగా పలుగు, పార చేతబట్టి కలెక్టర్ పని చేశారు. పోకల గూడెం పంచాయతీ పరిధిలో లో నిర్మిస్తున్న ఇంకుడు గుంతలను పరిశీలించారు.

రావికంపాడు గ్రామపంచాయతీ నందు నిర్మిస్తున్న కమ్యూనిటీ పశుశాల పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెట్టు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అదే



గ్రామంలో పలువురు రైతులు సాగు చేస్తున్న మునగ సాగును పరిశీలించి, రైతులకు అంతర్ పంటలు వేయడం ద్వారా రైతులు ఏ విధంగా ఆర్థిక అభివృద్ధి చెందవచ్చు వివరించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఎంపీడీవో అశోక్, ఏవో నవీన్, ఎంపీ ఓ ఖాన్, ఏపీవో శ్రీను మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాలి..

- వారంలోగా రేషన్ కార్డుల పరిశీలన పూర్తి చేయాలి..
- ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి..
- టెలి కాన్ఫరెన్స్ లో అధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మే 15,**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన భూభారతి చట్టం కింద రైతులు, ప్రజల నుంచి ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలన జరిపిన మీదట, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం పెండింగ్ భూభారతి దరఖాస్తులు, రేషన్ కార్డులు, ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరియు పెండింగ్ ఎలక్షన్ దరఖాస్తులు పై సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 1679 భూభారతి దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో పెండింగ్ దరఖాస్తులు వివరాలను నివేదిక సమర్పించాలని ఏ స్థాయిలో ఎన్ని రోజులు దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి అన్న వివరాలు తెలియ పరచాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ అధికారులు పారదర్శకంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వ మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటిస్తూ, నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపరిచిన నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించాలన్నారు.ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలకు తలొగ్గకుండా భూభారతి దరఖాస్తుల విచారణలో పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరేలా రెవెన్యూ అధికారులు, సిబ్బంది అందరూ అంకిత భావంతో విధులు నిర్వహించాలన్నారు.

ప్రజా పాలన మరియు మీ సేవ ద్వారా వచ్చిన రేషన్ కార్డు దరఖాస్తుల పరిశీలన వారంలోగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అన్ని సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు ను ప్రామాణికంగా తీసుకుంటుందని, కాబట్టి పేదలకు అందించే సంక్షేమ పథకాల మంజూరులో రేషన్ కార్డు కీలకం అందువలన రేషన్ కార్డు కోసం చేసుకున్న దరఖాస్తు ల పరిశీలన వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అధికారులు ప్రతి దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించి, కొత్త రేషన్ కార్డులు మరియు అదనపు కుటుంబ సభ్యుల జతపరచటం, చనిపోయిన వారి పేర్లను తీసివేయడం వంటివి త్వరితగతను పూర్తి చేయాలన్నారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం ఎంత ఉంది సరిపడా బ్యాగులు అందుబాటులో ఉన్నాయా లేదా ధాన్యం రవాణా అవసరమైన వాహనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తరలించడానికి ఎన్ని లారీలు అవసరమవుతుందో అంచనా వేసుకుని దానికి తగినట్టుగా రవాణాకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. వాహనాలలో ధాన్యం లోడింగ్ చేయుటకు సరిపడా హమాలీలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్లను ఆదేశించారు. ఎక్కడైనా ధాన్యం రవాణా లో ఇబ్బంది కలిగితే పౌరసరఫరాల శాఖ అధికారులకు తెలియపరచి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు కేవలం ధాన్యంలోని తేమను చూడటం మాత్రమే కాకుండా, రంగు మారిన ధాన్యం గుర్తించి ఆ ధాన్యాన్ని విడిగా లారీలలో కాకుండా ట్రాక్టర్ ద్వారా మిల్లర్లతో సమన్వయ చేసుకొని రవాణా చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అవకతవకలకు లేదా అలసత్వం ప్రదర్శించిన కఠిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు.

జిల్లా వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఎన్నికల దరఖాస్తులు ఫారం 6, 7 మరియు 8 లను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## దూడ రాజు రెండో వర్ధంతి కార్యక్రమం లో పాల్గొన్న జహీర్ అహ్మద్ మరియు ద్రోణంరాజు శ్రీవాత్సవ్



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మే 15 :** వివేకానంద సంస్థ సీనియర్ సభ్యులు కీర్తిశేషులు దూడ రాజు రెండో వర్ధంతి కార్యక్రమం సందర్భముగా అన్నదాన కార్యక్రమం భారీగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సమస్త గౌరవ అధ్యక్షులు డాక్టర్ జహీర్ అహ్మద్ యువజన నాయకులు ద్రోణంరాజు శ్రీవాత్సవ్ మరియు రౌండ్ టేబుల్ చైర్మన్ మసూద్ అహ్మద్ పాల్గొని దూడ రాజు చిత్రపటానికి పూలమాల వేసి సంతాపాన్ని తెలియజేశారు. వివేకానంద సంస్థకు చేసిన సేవలు గుర్తుచేసి రాజు గొప్పతనం కోసం తెలియజేశారు. అనంతరం విద్యార్థులు భగవద్గీత పారాయణం చేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథులు చేతుల మీదుగా అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు దూడ రాజు , వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సుధా గాని ఎల్లమ్మ కుటుంబానికి కె హెచ్ ఆర్ ఆర్థిక సహాయం



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలం (యం) రహీంఖాన్ పేట గ్రామానికి చెందిన. సుదగాని ఎల్లమ్మ అకస్మకంగా చనిపోవడం జరిగింది కావున వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ %దీ=వా% పార్టీ రాష్ట్ర నాయకులు %ఖన=% ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి గారి సహకారంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో 5,000 రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో %దీ=వా% పార్టీ, నాయకులు, అధ్యక్షులు, సుదగాని లింగయ్య,మల్లెల పర్వతాలు, మెరుగు అంజయ్య, బండి నరేష్ , దుంప పరశురాములు, బూడిద మహేష్, తాళ్లపల్లి, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏజేఆర్ అధినేత.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 15.** ఈ రోజున పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన %వీణ% జమాల్ జాంగిర్ బి కుమారుడి రాజ్ వివాహంలో వేడుకల్లో(దమ్మాయిగూడ ఫంక్షన్ హాల్ లో డంపింగ్ యార్డ్ కాలనీలో )పాల్గొని ఆశీర్వదించిన %ూజీ=% ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి గారు పాల్గొనడం జరిగింది




## నా పై దాడి చేయించిన పల్లా శ్రీనివాస్ పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలి

**టిడ్కో ఇల్లు వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలి**

**టిడ్కో ఇళ్ల లబ్ధిదారుల ఈఎంఐ ప్రభుత్వ చెల్లిస్తుందని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించింది**

**తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ డిమాండ్**




**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మే 15 :** రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన టిడ్కో ఇల్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ డిమాండ్ చేశారు. లబ్ధిదారులు బ్యాంకు రుణాలకు చెందిన ఈఎంఐ కూడా ప్రభుత్వ చెల్లిస్తుందని అసెంబ్లీ సాక్షిగా బిజెపి ఫ్లోర్ లీడర్ పి.విష్ణుకుమార్ రాజు అడిగిన ప్రశ్నకు ప్రభుత్వ ప్రకటించింది. గురువారం ఆయన జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలియజేసి అనంతరం మీడియాతో మాట్లాడారు. 2,68,000 వేల మంది లబ్ధిదారులు ఉన్నారన్నారు. వీరు లక్ష రూపాయలు చొప్పున 2017లో టిడ్కో ఇంటి కోసం చెల్లించాలన్నారు, మిగిలిన దానికి బ్యాంకు రుణం ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం ఈఎంఐ తో పాటు వడ్డీతో కలిపి 5 వేలు లబ్ధిదారులు కడుతున్నారన్నారు. దీనివల్ల 10,72,000 మంది ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ విషయమే ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు అసెంబ్లీలో ప్రస్తావించినప్పుడు ఈఎంఐ ప్రభుత్వమే కట్టే విధంగా సంబంధించిన మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. నిధులన్నీ అమరావతికి మళ్ళిస్తున్నారని, ముందుగా టిడ్కో ఇళ్ళు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని తాను డిమాండ్ చేస్తున్నా అన్నారు. టిడ్కో ఇళ్ళు ఇచ్చేవరకు తాను పోరాటం కొనసాగిస్తున్నారు. కాంటాక్ట్ లు ఎవరు టిడ్కో ఇల్లు నిర్మాణానికి ముందుకు రావట్లేదు అని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం మొదలు పెట్టింది కాబట్టి దీన్ని ఈ ప్రభుత్వమే పూర్తి చేయాలని కోరారు. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ నా పై అరాచక శక్తితో దాడి చేయించారని , వందలాది మంది నన్ను హత్య చేసేందుకు వచ్చారని తెలిపారు. ఒక బాధ్యత గల పౌరుడిగా ఏప్రిల్ 24న ఢిల్లీలో సిబిఐకు మరియు కేంద్ర హోంమంత్రికి పల్లా శ్రీనివాస్ చేస్తున్న భూదందాలు కేంద్ర ప్రభుత్వం ఆస్తులు కబ్జాలపై ఒక నివేదిక తయారు చేసి సమర్పించడం అయినది, పల్లా శ్రీనివాస్ తనను హతమార్చడానికి ప్రయత్నం చేస్తున్నారని, హోటల్ సిసి ఫుటేజ్ పరిశీలిస్తే పూర్తి విషయాల బయటపడతాయని చెప్పారు. అదేవిధంగా స్పీకర్ దృష్టికి తీసుకెళ్లినన్నారు. ఈ దాడికి సంబంధించిన వీడియోలు విడుదల చేయాలని, పల్లపై హత్యాయత్నం కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాను అన్నారు. తాను వ్యక్తిగతంగా పల్లా పై పోరాటం చేస్తున్నానని, ఇది టిడిపి పై పోరాటం కాదని స్పష్టం చేశారు. ఇప్పటివరకు ఉన్న బి.వి.రామ్ రాజకీయంగా చనిపోయాడని, ఇక పై నేను ప్రజల తరపున పోరాటం చేస్తానన్నారు. రాజకీయాలను ముందుండి నడిపిస్తానని చెప్పారు.

## రాజ్యాంగ పరిరక్షణ సదస్సును జయప్రదం చేయండి.

- ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ డాక్టర్ అద్దంకి దయాకర్ రాక.
- బడుగు, బలహీన వర్గాల ప్రజలు వేలాదిగా తరలిరండి.
- జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు.. తోటమల్ల రమణమూర్తి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), మే 15,**
జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు ఈనెల 25న భద్రాచలం పట్టణంలోని కేకే ఫంక్షన్ హాల్లో జరగనున్న రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు తెలంగాణ సామాజిక ఉద్యమకారులు, తెలంగాణ నిప్పు కణిక,ఎం ఎల్ సి డాక్టర్ అద్దంకి దయాకర్ పాల్గొననున్నారని,కావున ఈ సదస్సుకు వేలాదిగా బడుగు,బలహీన వర్గాల ప్రజలు భారీగా తరలిరావాలని జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణ మూర్తి పిలుపునిచ్చారు .మే,25 ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులు,పలు ప్రజా, కుల సంఘాలు, సంయుక్తంగా భద్రాచలం పట్టణం లోని కేకే ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్న రాజ్యాంగ పరిరక్షణ సదస్సుని పురస్కరించుకొని గురువారం జాతీయ మాల మహానాడు జిల్లా కమిటీ నాయకులు రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి మాట్లాడుతూ భారత రాజ్యాంగం రచించి 77 సంవత్సరాలైనా 140 కోట్ల మందిని ఏకం చేస్తూనే ఉందని,ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా పాలనా వ్యవస్థలను నేటికీ చెక్కుచెదరకుండా కాపాడుతుందని ఆయన అన్నారు. అలాగే భారత రాజ్యాంగం ఇంత గొప్పగా ఉందంటే అది కేవలం అంబేద్కర్ గారి జ్ఞాన శీలత, దీర్ఘ దృష్టి అనే విషయం గుర్తుంచుకోవాలని, అటువంటి రాజ్యాంగాన్ని రద్దు చేయాలని కుయుక్తులను తిప్పుకొట్టడానికి సమాజం ఏకం కావాలనే లక్ష్యంతో ఈనెల 25న భద్రాచలం పట్టణంలోని ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్న భారత రాజ్యాంగ పరిరక్షణ సదస్సులో ప్రజలు వేలాదిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా గౌరవ పార్లమెంట్ సభ్యులు, గౌరవ జిల్లా ఎమ్మెల్యేలు, జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, పలువురు రాష్ట్ర నాయకులు,పలు సంఘాలకు చెందిన నాయకులు, పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, మేధావులు, విద్యావేత్తలు, అంబేద్కర్ వాదులు, పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ ఎడేళ్ల గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు బోడ దివ్య, మహిళా జిల్లా కార్యదర్శి మద్దేటి జయ,చర్ల మండల అధ్యక్షులు తోటమల్ల గోపాలరావు, ఐటీసీ ఉద్యోగ సంఘాల నాయకులు కొంగూరు శ్యామ్, నాయకులు కార్లపూడి సుందర్ పాల్, పప్పుల జయ, బొజ్జ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మళ్ళీ జగన్ ప్రభుత్వంలో శ్రీ యెర్నిమాంబ ఆలయాన్ని విస్తరిస్తాం!

- నీల ధార యాత్రలో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్కుమార్
- ఆవరణంలో శాశ్వత షెడ్డు నిర్మాణం చేపట్టాలి
- 41వ వార్డు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ శ్రీధర్



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మే 15 :** శ్రీ యెర్నిమాంబ అమ్మవారి జాతరోత్సవాల్లో జీవీఎంసీ 41 వ వార్డు జ్ఞానాపురంలో కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, కోడిగుడ్ల శ్రీధర్ ఆధ్వర్యంలో
జరిగిన నీలదార యాత్రలో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పాల్గొని అమ్మవారినీ దర్శించుకున్నారు. జ్ఞానపురం నుండి అమ్మవారి ఆలయం వరకు భారీగా స్థానిక మహిళలతో పసుపు నీళ్ల బిందులు పట్టుకొని జరిగిన యాత్రలో వాసుపల్లి పాల్గొని చీర, పసుపు కుంకుమ బుట్టను తలపై పట్టుకుని ఆలయానికి నడిచి వెళ్లి అమ్మవారికి సమర్పించారు. ఆయనతోపాటు వైసీపీ కార్పొరేటర్లు కోడిగుడ్ల పూర్ణిమ, తోట పద్మావతి, కోరుకొండ వెంకట స్వాతి దాస్, రెయ్యి వెంకటరమణ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వాసుపల్లి గణేష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ ఎంతగానో కృషి చేశారన్నారు. మళ్లీ ప్రజల ఆశీస్సులతో రానున్న జగన్ ప్రభుత్వంలో పంటల తల్లి, సంతాన దేవతగా ప్రసిద్ధిగాంచిన ఇక్కడి శ్రీ యెర్నిమాంబ అమ్మవారి ఆలయాన్ని మరింత విస్తరించే విధంగా కృషి చేస్తానని అమ్మవారి పాదాల సాక్షిగా వాసుపల్లి తెలిపారు. కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ శ్రీధర్ మాట్లాడుతూ గతంలో ఇక్కడి ఆలయాన్ని తొలగించే ప్రక్రియలో వాసుపల్లి గణేష్ కుమార్ అడ్డుకొని స్థానికంగా అమ్మవారి ఆలయాన్ని అభివృద్ధికి తోడ్పడ్డారన్నారు. మళ్లీ వైసిపి ప్రభుత్వం లోనే వాసుపల్లి గణేష్ కుమార్ నేతృత్వంలో భక్తులకు సౌకర్యార్థం అన్ని వసతులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆలయ అభివృద్ధిని అడ్డుకునే కుతంత్ర రాజకీయాలు చేస్తున్నారని కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం తక్షణమే స్థానిక అమ్మవారి ఆలయంలో శాశ్వత షెడ్డు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లండ రమణ, 41వ వార్డు వైసిపి నాయకులు వేలంగిని రావు, కుమార్, మురళి, కిషోర్ అప్పారావు, పరీష్, అర్జున్, భవాని, రవి, ప్రసన్న, శ్యామ్ బాబ్జి, ప్రసాద్, గనగళ్ళ, రామరాజు, చింతకాయల వాసు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖని లో సింగరేణి ఆధ్వర్యం లో మెగా జాబ్ మేళా.

- 100 కంపెనీలు ... 3 వేల ఉద్యోగ అవకాశాలు
- నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి సీ ఎం డీ ఎన్. బలరామ్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), మే 15,**సింగరేణి ప్రాంత నిరుద్యోగ యువతకు వివిధ ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం రామగుండం 1 ఏరియా గోదావరిఖని లో వచ్చే ఆదివారం (మే 18) న సింగరేణి ఆధ్వర్యంలో మెగా ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు సింగరేణి ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు.
ఈ మెగా జాబ్ మేళాలో హైదరాబాద్ ప్రాంతానికి చెందిన సుమారు 100 ప్రైవేటు సంస్థల లో వివిధ విభాగాల్లో 3 వేల ఖాళీలు భర్తీ కోసం ఎంపిక జరుగుతుందన్నారు . నిరుద్యోగ యువత హైదరాబాద్ లాంటి నగరాలకు వెళ్లి ఉద్యోగాల కోసం ప్రయత్నాలు చేయడం వ్యయ ప్రయాసలతో కూడుకుని ఉంటోందని, ఈ నేపథ్యం లో పలు కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి స్థానికంగా ఉద్యోగ మేళాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. దీనిని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇటువంటి జాబ్ మేళాలు ఇకపై ఇతర ఏరియాలలో కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. సింగరేణి సంస్థ లో ఉద్యోగ నియామకాలతో పాటు, నిరుద్యోగ యువత అందరికీ ఏదో ఒక ఉపాధి లేదా ఉద్యోగం కల్పించడం కోసం ఈ తరహా కార్యక్రమాలను సింగరేణి సంస్థ స్వచ్ఛందంగా చేపడుతుందని , ఈ అవకాశాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
సింగరేణి సంస్థ సింగరేణి ప్రాంత నిరుద్యోగ యువత కు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఇప్పటికే మందమర్రి, రామగుండం-1, భూపాలపల్లి ఏరియాలలో ప్రారంభించామని ఇతర ఏరియాలలో కూడా త్వరలో ప్రారంభిస్తున్నామన్నారు. యువతలో నైపుణ్యాలు పెంచడమే కాకుండా వారికి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు వీలుగా జాబ్ మేళాలను కూడా ఏర్పాటు చేయిస్తున్నట్లు వివరించారు.



# విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా



**మే 15 ( సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-2005 పదవ తరగతి చదివిన విద్యార్థినీ, విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. దాదాపు 20 ఏళ్ల తర్వాత కలిసిన విద్యార్థులంతా ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకుని, బాగోగులు తెలుసుకున్నారు. గురువారం చేగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థులు సమ్మేళనం కార్యక్రమంలో తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయ, ఉపాధ్యాయినీలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజిరెడ్డి, యూసఫ్, షరీఫ్, విద్యార్థులు, శ్రీనివాస్, స్వామి, నరేష్, మధు, నవీన్, సురేష్, అశోక్, స్వామి, సందీప్, భాగ్య, జ్యోతి, మరియు తోటి మిత్ర బృందం 2004 -2025 బ్యాచ్ 20 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది అని వారు తెలిపారు,

## కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు జన్మదినం వేడుక

- శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు



**మే 15 ( సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాసాయిపేట శ్రీనివాస్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కొండి శ్రీనివాస్, మోజమీల్, ట్రేజరర్ బాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాశబోయిన శ్రీనివాస్, బాస రాజు కర్నల్ పల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చింతకుల లింగం తదితరులు పాల్గొన్నారు

# రైతుకు రక్షణలేని రాష్ట్రం ఇది!

- పంట తడిచినా... ప్రభుత్వ గుండె తడవలేదా?
- ఐకేపీ కేంద్రాలు - నాటకమే తప్ప కొనుగోలే లేదు.
- తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయండి.
- క్వాలిటీ పేరుతో తలుపులు వద్దు.. ధర తగ్గించ వద్దు.





**సి కె న్యూస్ ప్రతినిధి :**అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయకపోతే, రైతుల భవిష్యత్తును అంధకారంలో పడిపోతుందని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలోని వైరా మండలంలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను, రైతుల పండించిన పంటలను పరిశీలించిన వారు ప్రభుత్వం తీరుపై ఆగ్రహాన్ని వ్యక్తపరిచారు.

“అన్నదాతను ఆదుకోవాల్సిన బాధ్యత ఉన్న ప్రభుత్వం, తడిసిన ధాన్యాన్ని నెత్తుటితో పోలి చూస్తూ తలుపులు మూసుకోవడం అసహ్యకరమైన క్రూరత” అని ఆయన మండిపడ్డారు. ధాన్యంలో ‘క్వాలిటీ’ పేరుతో కొనుగోలు చేయకుండా రైతులను మోసం చేయడం దారుణమని, ఇది సజీవంగా ఉన్న వ్యవసాయరంగానికి ప్రభుత్వమే పాడె కట్టే పని చేస్తున్నదని విమర్శించారు.

“ఎప్పుడు వర్షాలు పడతాయో తెలిసినా, ప్రభుత్వ యంత్రాంగం కనీస భద్రతా ఏర్పాట్లు చేయకపోవడం ఎ ఇది అలసత్వం కాదు, అది నేరం,” అని కోటేశ్వరరావు ధ్వజమెత్తారు. రైతులు తమ ధాన్యాన్ని కల్లాల్లో ఆరబోసి, గగుర్పాటు వేళ్ళలో గడిపే స్థితికి రావడం పాలకుల పాలనాపరమైన దౌర్భాగ్యం అని పేర్కొన్నారు.

ఐకేపీ కేంద్రాలను ఎమ్మెల్యేలు రంగురంగుల ఫ్లెక్సీలతో ప్రారంభించినా, ఒక్క బస్తా కూడా ఇప్పటివరకు కొనుగోలు చేయలేదన్న వాస్తవం ప్రభుత్వ నాటకాలను బట్టబయలు చేస్తోందన్నారు. “కేటాయింపులు లేని మిల్లులతో ఎలా కొనుగోలు జరుగుతుంది? కేంద్రాలు తెరిచి రైతులకు మభ్యపెడతారా?” అని ఘాటుగా ప్రశ్నించారు.

ధాన్యాన్ని రైతులు కళ్లతో చూడలేరు, ప్రభుత్వం చేతులెత్తేస్తే ఎవరు నష్టపరిచిన ధాన్యాన్ని భర్తీ చేస్తారు? అన్నదాత గళం వినిపించకుండా అధికార యంత్రాంగం తలదాచుకోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మిల్లుల కేటాయింపు జరిపి, తడిసిన ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకూ కొనుగోలు చేసిన ధాన్యానికి కూడా రైతులకు డబ్బులు జమ కాలేదని గుర్తుచేశారు.

“ఈ ప్రభుత్వం రైతుకు ప్రత్యక్ష శత్రువుగా మారుతోంది. నామమాత్రపు ప్రకటనలతో కాకుండా, తక్షణ చర్యలతో రైతులకు మద్దతుగా నిలవాలి. లేనిపక్షంలో బీజేపీ రైతుల పక్షాన ఉద్యమాన్ని ప్రారంభించేందుకు సిద్ధంగా ఉంది” అని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సన్న ఉదయ ప్రతాప్ , భూక్యా శ్యామ్, నరుకుల వెంకటేశ్వర్లు, గుత్తా వెంకటేశ్వర్లు, మందడపు సుబ్బారావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, మనుబోలు వెంకటకృష్ణ , దోసపాటి కళ్యాణ్ , బండారు నరేష్, తొడుపునూరి రవీందర్, ఆపద రామారావు, చింతనపు రామారావు, నకిరేకంటి వీరభద్రం, అల్లిక అంజయ్య, ఏలూరి నాగేశ్వరరావు, జ్వాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తుల స్వీకరణ...





- తహాశీల్దార్లు పున్నంచందర్, రాంబాబు లు
- భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం
- బోనకల్ మండలం ఆళ్లపాడు, చిన్నబీరవల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించిన తహాశీల్దార్లు

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/బోనకల్, మే-15:**భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు తహాశీల్దార్లు ఏ. పున్నం చందర్, ఆర్. రాంబాబు లు అన్నారు. మంగళవారం బోనకల్ మండలం ఆళ్లపాడు, చిన్నబీరవల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.

ఈ సందర్భంగా తహాశీల్దార్లు మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు.

హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు

హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

ఈ సందర్భంగా ఆళ్లపాడు గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 185, చిన్నబీరవల్లి గ్రామ రెవెన్యూ సదస్సులో 141 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో బోనకల్ మండల ఆర్ఐలు నవీన్, మైథిలి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి, నిర్మాణ పనులకు ప్రభుత్వ స్థలాలు పరిశీలించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే - 15:**జిల్లాలో పలు అభివృద్ధి, నిర్మాణాల పనులకు అవసరమైన ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.

గురువారం జిల్లా కలెక్టర్, రఘునాథపాలెం మండలంలో పర్యటించారు. ప్రభుత్వం చేపట్టే నూతన నిర్మాణాలకు స్థల సేకరణ కోసం పలు ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. టిటిడి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మాణం కోసం పువ్వాడ ఉదయ్ నగర్ గుట్ట పైకి ఎక్కి అనువైన స్థలం, రహదారికి మార్గాలను అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జింకలతండా, పువ్వాడ ఉదయ్ నగర్ ల పూర్తిస్థాయి స్థలాల మ్యాప్ లను సిద్ధంచేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంట రఘునాథపాలెం తహసీల్దార్ లూథర్ విల్సన్, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# జులై 15 కల్లా ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు పూర్తి చేయాలి...

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు
- 80 శాతానికి పైగా పనులు పూర్తి
- గ్రీన్ ఫీల్డ్ హైవే పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన మంత్రి తుమ్మల

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే -15:**జులై 15 కల్లా ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో తేవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం మంత్రి, అధికారులతో కలిసి వేంసూరు నుండి ధాంసలాపురం వరకు ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే గుండా ప్రయాణిస్తూ, క్షేత్ర స్థాయిలో పనుల పురోగతిని తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఖమ్మం- దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే జిల్లాలో 3 ప్యాకేజులుగా విభజించి పనులు పురోగతి లో ఉన్నాయన్నారు. పనులు క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేసి, సమస్యలు గురించి తెలుసుకోవడానికి పర్యటిస్తున్నట్లు తెలిపారు. జులై 15 కల్లా పూర్తిస్థాయిలో పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో తేవాలని అధికారులను ఆదేశించారు.

ప్యాజేజి-1 క్రింద తల్లంపాడు నుండి సోమవరం వరకు 30 కి.మీ. మేర రోడ్డు నిర్మాణం రూ. 772.11 కోట్ల అంచనాలతో చేపట్టగా, 75 శాతం పనులు పూర్తయినట్లు అన్నారు. ఇట్టి ప్యాకేజీలో 32 స్ట్రక్చర్లు ఉండగా, 29 పూర్తయ్యాయని తెలిపారు. ధాంసలాపురం వద్ద ఎన్ఎస్పి కాల్వలో పిల్లర్ల విషయమై అలైన్మెంట్ లో కాస్త ఆలస్యం అవగా, ప్రస్తుతం పనులు వడివడిగా సాగుతున్నాయన్నారు.

ప్యాకేజి-2 క్రింద సోమవరం నుండి చింతగూడెం వరకు 27 కి.మీ. మేర రూ. 637.11 కోట్ల అంచనాలతో పనులు చేపట్టినట్లు, ఇప్పటివరకు 81 శాతం పనులు పూర్తయినట్లు తెలిపారు. ఇట్టి ప్యాకేజీలో 39 స్ట్రక్చర్లకు



గాను 35 నిర్మాణాలు పూర్తయినట్లు ఆయన అన్నారు.

ప్యాకేజి-3 క్రింద చింతగూడెం నుండి రేచర్ల వరకు 38 కి.మీ. మేర రూ. 804.69 కోట్ల వ్యయ అంచనాలతో పనులు చేపట్టగా, ఇప్పటి వరకు 85 శాతం పనులు పూర్తయినట్లు అన్నారు. ఈ ప్యాకేజి కి సంబంధించి 55 స్ట్రక్చర్లు ఉండగా, 51 నిర్మాణాలు పూర్తయినట్లు తెలిపారు. పనుల పురోగతికి ఎటువంటి సమస్యలు లేవని, అన్ని ప్యాకేజీలలో పనులు సమాంతరంగా కొనసాగుతున్నాయని అన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో సర్వీస్ రోడ్ విషయమై ప్రతిపాదనలు సమర్పించి, మంజూరు చేయిస్తామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రాంత మంత వ్యవసాయ ప్రాంతం కావున, సర్వీస్ రోడ్ చాలా అవసరమని మంత్రి అన్నారు.

గ్రీన్ ఫీల్డ్ హైవే లో సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో 3 ఎక్జిట్లు ఉన్నాయని, దేశంలోని ఏ రాష్ట్రంలోని నియోజకవర్గ పరిధిలో గ్రీన్ ఫీల్డ్ హైవే లో 3 ఎక్జిట్లు లేవని మంత్రి అన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే అందుబాటులోకి వస్తే, ప్రయాణ సమయం ఎంతో ఆదా అవుతుందని, రవాణా వ్యవస్థ మెరుగవుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, నేషనల్ హైవే పిడి దివ్య, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## ఖమ్మం మాస్టర్ ప్లాన్ త్వరలో ఆమోదం ....

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు
- ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 20వ డివిజన్ రామచంద్రయ్య నగర్ లో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే -15:**నగరం అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రూపొందించిన మాస్టర్ ప్లాన్ ఫైనల్ చేసి ప్రభుత్వంచే ఆమోదింప చేసుకుంటామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

గురువారం మంత్రి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 20వ డివిజన్ రామచంద్రయ్య నగర్ లో టి.యు.ఎఫ్.ఐ. డి.సి. నిధులు 72 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రెవెన్యూ సంబంధించిన భూ సమస్యల అంశాలను అదనపు కలెక్టర్, మున్సిపాలిటీకి సంబంధించిన అంశాలను కమీషనర్ బాధ్యత తీసుకొని పరిష్కరించాలని అన్నారు.

ఖమ్మం నగర అభివృద్ధి మాస్టర్ ప్లాన్ త్వరలోనే ఆమోదించడం జరుగుతుందని, ఫైనల్ చేసే ముందు ప్రజాప్రతినిధులను సంప్రదిస్తామని అన్నారు. ఖమ్మం మాస్టర్ ప్లాన్ ఆమోదం పొందిన తర్వాత పెండింగ్ భవన నిర్మాణాలు అనుమతులు త్వరగా జారీ చేయాలని అన్నారు. ప్రభుత్వ భూములను రక్షించి ప్రజలకు ఉపయోగపడే విధంగా చేయాలని అదనపు కలెక్టర్ కు సూచించారు. నగర అభివృద్ధికి మనమంతా సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. నగరంలో పేద ప్రజలకు మధ్య తరగతి వారికి ఏం కావాలో ఒక్కొక్కటిగా పూర్తి చేసే బాధ్యత తాను తీసుకుంటానని, ప్రశాంతమైన ప్రగతి సాధించిన ఖమ్మంను తయారు చేస్తామని అన్నారు.

పేదలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని రకాల హామీలను అమలు చేస్తూ అభివృద్ధి పనులను కూడా ఎక్కడ వెనకాడకుండా పూర్తి చేస్తామని అన్నారు.

ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ నగర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేశామని, వచ్చే వారం నాటికి డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వెలువడుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 58 ప్రకారం పట్టాలు సంబంధించి రెవెన్యూ శాఖతో సమన్వయం చేసుకుంటూ వెరిఫికేషన్ చేస్తున్నామని, ఇది పూర్తయిన తర్వాత ప్రత్యేక రెవెన్యూ క్యాంపెయిన్ నిర్వహించి అర్హులకు ఇంటి పట్టాలు, హౌస్ నెంబర్ కేటాయిస్తామని అన్నారు.

ప్రభుత్వ భూముల సంరక్షణకు కూడా కోర్టు ఆదేశాల ప్రకారం ఏడి సర్వే అండ్ ల్యాండ్ అధికారులతో ప్రత్యేకంగా సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమికి ఫెన్సింగ్ వేయడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన భూములు ఆక్రమణకు గురైనట్లు సమాచారం అందిందని, రేపటి వరకు దానిని స్వాధీనం చేసుకుంటామని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పూనుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతీమా జోహారా, స్థానిక కార్పొరేటర్ ప్రశాంతి లక్ష్మి, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కడప రెడ్డమ్మ పగ తీర్చేసుకున్నారుగా

**కడప, మే 15, :** కడప జిల్లాలో టీడీపీ ఎమ్మెల్యే మాధవి రెడ్డి కసి తీర్చుకున్నారు. కడపలో ఫైర్ బ్రాండ్ లీడర్ గా మాధవి రెడ్డి గెలిచారు. గెలిచింది ఒకేసారి అయినప్పటికీ ఆమె నిత్యం వార్తల్లో ఉంటున్నారు. కడప రెడ్డమ్మగా ఆమె దూకుడుతో వ్యవహరిస్తున్న తీరు కొన్ని సార్లు విమర్శలకు ఎదురవుతున్నప్పటికీ ఏమాత్రం వెనక్కు తగ్గడం లేదు. మాధవి రెడ్డి కడప జిల్లాలో టీడీపీలో ఫైర్ ఉన్న లీడర్ గా ఎదుగుతున్నారు. కడప జిల్లా వైసీపీ అధినేత జగన్ సొంత జిల్లా కావడంతో మాధవీ రెడ్డి కి టీడీపీ కూడా అదే స్థాయిలో ప్రయారిటీ ఇస్తుంది. పార్టీ అన్ని రకాలుగా అండగా నిలుస్తుంది. తాజాగా కడప మేయర్ సురేష్ బాబును పదవి నుంచి తొలగించి తన పవర్ ఏంటో మాధవిరెడ్డి చూపించగలిగారువైసీపీకి, సురేష్ బాబుకు సానుభూతి వస్తుందా? లేదా? అన్నది పక్కన పెడితే తాను అనుకున్నది సాధించడంలో మాధవి రెడ్డి ముందున్నారని మాత్రం చెప్పాలి. తాను శపథం చేసినట్లుగానే తనకు మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో వేదికపై కుర్చీ ఇవ్వనందుకు చివరకు మేయర్ కుర్చీనే లాగేశారు. మున్సిపల్ నిబంధనలను అడ్డుపెట్టి మేయర్ సురేష్ బాబును పదవి నుంచి తొలగించారు. మేయర్ సురేష్ బాబు తన కుటుంబ సభ్యులు డైరెక్టర్లుగా ఉన్న సంస్థకు అరవై లక్షల రూపాయల కాంట్రాక్ట్ పనులు అప్పగించారన్న ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వం తాజాగా కడప మేయర్ సురేష్ బాబుపై వేటు వేసింది. దీంతో ఆయన కుర్చీ ఇవ్వనందుకు తన కుర్చీనే కోల్పోవాల్సి వచ్చింది.మొన్నటి ఎన్నికల్లో కడప జిల్లాలోనూ తెలుగుదేశం పార్టీ ఏడు నియోజకవర్గాల్లో గెలిచింది. పది శాసనసభ నియోజకవర్గాలున్న కడప జిల్లాలో తొలిసారి కూటమి పార్టీలకు ఇంతటి పెద్ద స్థాయిలో విజయం లభించింది. గతంలో ఇన్ని స్థానాలను టీడీపీ ఎప్పుడూ గెలవలేదు. మొన్నటి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకుని సత్తా చాటింది.యితే కడప నియోజకవర్గంలో 1999లో గెలిచిన తర్వాత మళ్లీ టీడీపీ గెలిచింది 2024 లోనే. 1999 తర్వాత ఇక టీడీపీ అక్కడ గెలవలేదు. అంటే దాదాపు రెండున్నర దశాబ్దం కడప నియోజకవర్గంలో పసుపు జెండా ఎగురలేదనే చెప్పాలి. ఈసారి మాత్రం మాధవి రెడ్డి గెలిచి తన సత్తాను చాటారు. దీంతో ఆమెకు మంత్రి పదవి దక్కుతుందని భావించినా కొన్ని ప్రత్యేక పరిస్థితుల కారణంగా అది సాధ్యం కాలేదు.మాధవీ రెడ్డి భర్త కడప జిల్లా టీడీపీ అధ్యక్షుడు రెడ్డప్పగారి శ్రీనివాసులు రెడ్డి. తొలి నుంచి ఆయన కుటుంబం టీడీపీలోనే కొనసాగుతుంది. ఆర్థికంగా, సామాజికపరంగా బలమైన కుటుంబంగా పేరుంది. జగన్ సొంత జిల్లాలో అదీ కడపలో గెలవలేకపోయినా పార్టీ జెండాను రెడ్డప్పగారి కుటుంబం వదిలి పెట్టలేదు. ఈసారి మాత్రం తన సతీమణి మాధవరెడ్డికి టిక్కెట్ తెచ్చుకుని మరీ గెలిపించుకున్నారు. మాధవీ రెడ్డి గెలిచిన దగ్గర నుంచి స్పీడ్ గానే ఉన్నారు. కార్పొరేషన్ లో కుర్చీ కోసం చేస్తున్న గలాటా కూడా కొంత కాంట్రవర్సీగా మారినా ఆమె వెనక్కు తగ్గలేదు. కార్పొరేషన్ సమావేశంలోనే మాధవి రెడ్డి శపథం చేశారు. తనకు వేదికపై కుర్చీ వేయని నువ్వు కుర్చీలో ఉలా ఉంటావో చూస్తానంటూ వెళ్లిపోయారు. అనుకున్నట్లే మాధవి రెడ్డి అనుకున్నది సాధించారు.

**కాంట్రాక్టు పనులకు అప్పగించారని...**

మేయర్ ను సురేష్ బాబును ప్రభుత్వం తొలగించింది. మున్సిపల్ శాఖ నిబంధనలను ఉల్లంఘించి తమ బంధువులకు కాంట్రాక్టు పనులకు అప్పగించారన్న ఆరోపణలపై కడప మేయర్ సురేష్ బాబును ఆ పదవి నుంచి తొలగించింది. మున్సిపల్ చట్టాలను ఉల్లంఘించారని విచారణలో తేలిందని మున్సిపల్ శాఖ తెలిపింది.దీనిపై నోటీసులు ఇచ్చిన మున్సిపల్ శాఖ విచారణకు హాజరు కావాలని కోరింది. నిన్న సురేష్ బాబు మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ శాఖ కార్యదర్శి ఎదుటహాజరయ్యారు. తమ కుటుంబ సభ్యులకు సంబంధించిన సంస్థకు అరవై లక్షల రూపాయల కాంట్రాక్ట్ పనులకు అప్పగించారన్న ఆరోపణలపై ఆయనను తొలగిస్తూ నిర్ణయిం తీసుకున్నారు. ప్రభుత్వం సురేష్ బాబుపై అనర్హతవేటు వేసింది.

# బుగ్గన పార్టీ మారుతున్నారా..

**కర్నూలు మే 15,**


వైసీపీ ప్రభుత్వంలో తిరుగులేని స్థాయిలో చక్రం తిప్పిన ఆర్థికశాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఇప్పుడు ఎక్కడా కనిపించడం లేదు. వినిపించడం లేదు. 2024 ఎన్నికలలో బుగ్గన పరాజయం పాలయ్యారు. కర్నూలు జిల్లా డోన్ లో తెలుగుదేశం అభ్యర్థి కోట్ల విజయం సాధించారు. డోన్ లో తెలుగుదేశం జెండా ఎగరడం పదేళ్ల తర్వాత ఇదే తొలిసారి. చంద్రబాబు వ్యూహం ఫలించి కోట్ల విజయం సాధించారు. బుగ్గన పరాజయం పాలయ్యారు. వైసీపీ హయాంలో ఐదేళ్ల పాటు ఆర్థిక మంత్రిగా చక్రం తిప్పి, ఐదేళ్లూ వరుసగా బడ్జెట్ ప్రవేశ పెట్టిన బుగ్గన ఆ ఓటమితో డోన్ లో అడ్రస్ లేకుండా పోయారు. అపర మేధావిలా అసెంబ్లీ లో వ్యవహరించిన ఆయన ఇప్పుడు కూటమి అధికారంలోకి రావడంతో తన వ్యాపార వ్యవహారాల కోసం జగన్‌కి హ్యాండ్ ఇచ్చే ఆలోచన చేస్తున్నారంట. అయితే కూటమి పార్టీలు నో ఎంట్రీ బోర్డు పెట్టడంతో ఏం చేయాలో తోచక అండర్‌గ్రౌండ్‌లోకి వెళ్లిపోయారన్న టాక్ నడుస్తోంది.ఉమ్మడి కర్నూలు జిల్లాలోని డోన్ రాజకీయం ఎప్పుడూ ప్రత్యేకంగా ఉంటుంది. గతంలో ఈ సెగ్మెంట్ లో ప్రస్తుతం తెలుగుదేశంలో ఉన్న కేఈ, కోట్ల కుటుంబాలే ప్రత్యర్థులుగా కొనసాగాయి. 1978 నుంచి 2009 వరకు ఆ రెండు ఫ్యామిలీ మధ్యే ఎలక్షన్ వార్ నడుస్తూ వచ్చింది. 2014లో వైసీపీ నుంచి ఎంట్రీ ఇచ్చిన బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అనూహ్యంగా కేఈ కృష్ణమూర్తిపై గెలుపొందారు. రెండోసారి కూడా గెలిచిన బుగ్గన ఆర్థిక మంత్రిగా అయిదేళ్లు చక్రం తిప్పారు రాజకీయ ప్రత్యర్థులైన దిగ్గజ కుటుంబాలు కేఈ, కోట్ల కుటుంబాలు గత ఎన్నికల సమయానికి ఒకే గూటి కిందకు చేరడం, కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి టీడీపీ అభ్యర్థిగా బరిలోకి దిగడంతో బుగ్గనకు ఘోర పరాజయం తప్పలేదు. అదీ కాక నియోజకవర్గానికి అందుబాటులో ఉండకుండా అసెంబ్లీలో పిట్టకథలు చెప్తూ గడిపేసిన బుగ్గనపై డోన్‌లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఆ ఓటమి తర్వాత బుగ్గన డోన్ వాసులకు నల్లపూసై పోయారు. ఆర్థిక శాఖ మంత్రిగా ఆయన అక్రమాలపై కూటమి సర్కారు



దృష్టి సారిస్తోందన్న ప్రచారంతో భయపడి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారంటున్నారు.వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు టీడీపీ నాయకులను, వారి వ్యాపారాలను టార్గెట్ చేస్తూ బుగ్గన వేధింపులకు గురి చేశారన్న ఆరోపణలున్నాయి. అదే విధంగా బుగ్గనను ప్రజలు నేరుగా కలిసి తమ సమస్యలు చెప్పుకునే అవకాశం ఎప్పుడూ రాలేదు, అమరావతి, ఢిల్లీలోనే ఎక్కువ సమయం గడుపుతూ నియోజకవర్గంలో ప్రజలకు దూరమయ్యారు. అంతేగాక సొంత పార్టీ కేడర్‌ను కూడా బుగ్గన పట్టించుకోలేదని టాక్. వాటికి తోడు సొంత మండలం బేతంచెర్లలోనే బుగ్గన తీవ్రస్థాయిలో అరాచకాలకు పాల్పడ్డారంట. ప్రస్తుతం కేసుల భయం వెంటాడుతుండటంతో బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వైసీపీని వీడి జగన్‌కు హ్యాండ్ ఇచ్చే ఆలోచనలో ఉన్నారంట. ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు అప్పుల కోసం ఢిల్లీ చుట్టూ తిరిగి అక్కడి పెద్దలతో అంతో ఇంతో పరిచయాలు పెంచుకున్న ఆయన.. బీజేపీలో చేరడానికి వారితో మంతనాలు సాగిస్తున్నారంట. అందుకే ఆయన వైసీపీ కార్యక్రమాల్లో కూడా కనిపించడం లేదనీ, ఎక్కువ టైమ్ ఢిల్లీలోనే గడుపుతున్నారని బుగ్గన అనుచరులు చెప్పుకుంటున్నారంట. బీజేపీలో చేరడానికి ఆయన చేస్తున్న ప్రయత్నాల సంగతి తెలిసి డోన్ కూటమి నేతలు తమ అధిష్టానాలపై తీవ్ర ఒత్తిడి తెచ్చారంట. దాంతో బుగ్గనకు కూటమి పార్టీల్లో ఎంట్రీకి డోర్స్ క్లోజ్ అయిపోయారంటున్నారు. ఆ క్రమంలో బుగ్గన ఆచూకీ ఆయన సొంత అనుచరులకే అంతుపట్టకుండా తయారైందంట.

# చెవిరెడ్డి భాస్కరరెడ్డి గాయబ్...

**తిరుపతి, మే 15, :** వైసీపీలో కీలక నేతగా వెలుగొందిన చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి అధికారంలో ఉన్నంత కాలం తెగ దూకుడు ప్రదర్శించారు. అలాంటి ఫైర్‌బ్రాండ్ కన్నీళ్లు పెట్టుకోవడం ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. తన స్వగ్రామం తుమ్మలగుంట అత్మీయసభలో మీకు అన్ని చేశాను, కాని మీరు నా కొడుకును ఓడించారంటూ తన మనోవేదన వెళ్లగక్కిన సందర్భంలో ఆయన కళ్లు చెమర్చాయి. గత 11 నెలలుగా గ్రామస్తులలో ఎలాంటి సమావేశాలు పెట్టని అయన తాజాగా ఉన్నట్లుండి మీటింగ్ పెట్టారు. అసలు చెవిరెడ్డి ఎందుకు అంత అత్యవసరంగా అత్మీయ సమావేశం ఏర్పాటు చేశారనేది చర్చనీయాంశంగా మారింది.ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాలలో వైసిపి కీలక నాయకుడు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అంటే తెలియని వారుండరు. జగన్ ప్రభుత్వంలో తుడా చైర్మన్‌గా వ్యవహరించిన ఆయన మంత్రి పదవి దక్కించుకోలేక పోయినప్పటికీ.. చాలా మంది మంత్రుల కంటే ఎక్కువగానే చెలాయించారు. జగన్‌కు అత్యంత సన్నిహితుడైన చెవిరెడ్డి ఏకంగా తాడేపల్లిలోని జగన్ ప్యాలెస్‌లో తిరుమల దేవాలయ సెట్ వేయించి తన నాయకుడితో ఉగాది వేడుకలు నిర్వహింప చేసి తన వీరవిధేయత చాటుకుని విమర్శల పాలయ్యారు. 2014లో టీడీపీలోని అనైక్యతతో చంద్రగిరిలో సొంత సామాజికవర్గం గల్లా అరుణకుమారిని వ్యతిరేకించడంతో చెవిరెడ్డి మొదటిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. తర్వాత 2019లో జగన్ గాలిలో సునాయాస విజయం సాధించారు. అయితే మొదటి సారి ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి నియోజకవర్గంలో పట్టు కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారు. నియోజకవర్గం వ్యాప్తంగా పండుగలకు తాయిలాలు పంచడంతో పాటు ఇంటింటికి శుభాకాంక్షలు వెళ్ళేవి. దానికి తోడు వాలంటీర్ వ్యవస్థ రాక ముందే తానే నియోజకవర్గంలో అలాంటి వ్యవస్థను ఏర్పాటు చేసుకుని మంత్రాంగం సాగించారు. అలా అన్నీ కలిసి వచ్చి 2019లోఆయన భారీ మెజార్టీతో గెలవగలిగారు.ఎన్నికల తర్వాత శాసన సభ విప్‌తో పాటు తుడా చైర్మన్ పదవి కూడా అయనకే దక్కింది. తుడా పదవిని అడ్డంపెట్టుకుని చెవిరెడ్డి



పెద్ద తతంగమే నడిపారు. తన గ్రామ సమీపంలోని తుమ్మలగుంట చెరువును సగానికిపైగా పూడ్చించి.. తుడా నుంచి 60 కోట్లు పైగా ఖర్చు పెట్టి అత్యాధునిక వాకింగ్ ట్రాక్‌తో పాటు, అనేక విధాలుగా అభివృద్ధి చేసారు. చెరువును పూడుస్తున్నా చెవిరెడ్డి హవా చూస్తూ ఇరిగేషన్ శాఖ వారు నోరెత్తలేకపోయారంటారు. తుడా పరిధిలో ఇష్టా రాజ్యంగా బెంచీల పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి, ఆ బల్లలపై తన పేరు వేయించుకుని చెవిరెడ్డి చేసిన ప్రచార అర్భాటం ఇప్పటికీ ప్రజల నోళ్లలో నానుతూనే ఉంది. దానికి తోడు రహాదారులకు సైతం వైఎస్‌తో పాటు తన పేరు పెట్టుకున్న ఘనత ఆయనది. తుడా అనేది కేవలం చంద్రగిరి నియోజకవర్గం వరకే అన్నట్లు పాలన సాగించారు. తుడా నిధులతో సొంత సర్వే టీములకు, వ్యక్తిగత సిబ్బందికి జీతాలు ఇప్పించుకున్నారన్న ఆరోపణలున్నాయి. వాటితో పాటు అనేక రకాలుగా తుడా నిధులు దుర్వినియోగం చేశారన్న అభియోగాలున్నాయి.తుడా నిధులతో తుమ్మల గుంట చెరువులో ఏర్పాటు చేసిన పార్క్‌పై ఇప్పటికీ వివాదాలు నడుస్తున్నాయి. పూర్వం చెరువు ఏలాగుందో అలా ఉంచాలని చాలామంది గ్రీన్ ట్రిబ్యునల్‌కువెళ్ళారు. ఇప్పటికే గ్రీన్ ట్రిబ్యునల్ అదేశాలతో అవిలాల చెరువును యాధావిధిగా ఉంచడానికి టీటీడీ ఇరిగేషన్ శాఖ అందులో ఉన్న నిర్మాణాలు తొలగిస్తోంది. ఇదే పరిస్థితి తుమ్మల గుంట చెరువులో ఏర్పాటు చేసిన పార్క్‌కు కూడా పట్టే కాలం దగ్గరలో ఉందని అంటున్నారుఎన్నికలలో ఎంపీగా ఒంగోలు నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు చెవిరెడ్డి. మరో వైపు చంద్రగిరిలో తన కూమారుడు మోహిత్ రెడ్డిని అభ్యర్థిగా రంగంలో దించారు. మోహిత్ భారీ తేడాతో టీడీపీ అభ్యర్థి పులివర్తి నాని చేతిలో ఓటమి పాలయ్యారు. ఇప్పుడు పలు కేసులు, వివాదాలు చెవిరెడ్డిని చుట్టుముడుతున్నాయి. ఓటర్ల జాబితా తయారీలో అక్రమాలకు పాల్పడ్డారని ఎమ్మెల్యే పులివర్తి నాని ఫిర్యాదుతో సీఐడీ కేసులు పెట్టి విచారిస్తోంది. తుడా నిధల అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరుగుతున్నది. దాంతో పాటు పోలింగ్ తర్వాత పులివర్తి నానిపై పద్మావతి మహిళా యూనివర్సిటిలో జరిగిన దాడికి సంబంధించి హత్యాయత్నం కేసుల విచారణ సాగుతోంది.వాటితో పాటు తుమ్మలగుంట చెరువులో ఉన్న పార్క్‌ను ఇప్పటి వరకు చెవిరెడ్డి తన సొంత ఆస్తిలా భావిస్తూ వచ్చారు.. ఇప్పుడు దాన్ని తుడా నిర్వహణలో తీసుకోవాలని పై స్థాయిలో నిర్ణయం తీసుకోవాలని ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం జరుగుతుండటంతో పావులు కదపడం మొదలు పెట్టారంట. గ్రామంలోని వారందరితో అత్యవసర అత్మీయ సమావేశం ఏర్పాటు చేసి మరీ తాను అందర్నీ బిడ్డల కంటే ఎక్కువగా చూసుకున్నా, తన బిడ్డని ఓడించారంటూ సెంటిమెంట్ పండించే ప్రయత్నం చేశారంట. దాంతో పాటు పార్క్‌ను తుడా నిర్వహిస్తే దారుణంగా మారిపోతుందని దాని కోసం పోరాటం సాగిద్దామని పిలుపు నివ్వడం హాస్యాస్పదంగా మారింది. పార్క్ కట్టిన చెరువు ఇరిగేషన్ శాఖది, అయితే నిధులు తుడావి అయినప్పుడు నిర్వహణ అవి చేయాలి కానీ తన పరిధిలో ఉంచుకోవాలని ప్రయత్నించడంపై విమర్శలు వస్తున్నాయి. మొత్తం మీద సొంత అస్తి కోల్పోతున్నట్లు చెవిరెడ్డి తెగ ఇదై పోతున్నారని అందరూ సెటైర్లు విసురుతున్నారు. పక్కనున్న హాథీరాంజీ మఠం భూములలో గ్రామస్తులు కొంతమంది ఇల్లు కట్టుకున్నప్పుడు వాటిని చెవిరెడ్డి కూల్చి వేయించారు. ఇప్పుడు తన దాకా వచ్చే సరికి నొప్పి తెలుస్తోందని గ్రామస్తులు దెప్పిపొడుస్తున్నారు. మొత్తం మీద చెవిరెడ్డి కన్నీటి ఎపిసోడ్ ఇప్పుడు పెద్ద చర్చనీయాంశంగా మారింది.

## క్లైమాక్స్ కు చేరిన లడ్డూ కల్తీ కేసు

లడ్డూ ప్రసాదం కల్తీ కేసు దర్యాప్తులో సిట్ దూకుడు పెంచింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఈ కేసు దర్యాప్తును సీబీఐ ఆధ్వర్యంలో ప్రత్యేక సిట్ ఏర్పాటు చేసి మరీ దర్యాప్తు చేస్తున్న సంగతితెలిసిందే. సిట్ దర్యాప్తులో భాగంగా నెయ్యి సరఫరాకు తిరుమల తిరుపతి దేవస్థానం టెండర్ దక్కించుకున్న తమిళనాడు రాష్ట్రం దిండుగల్ కు చెందిన ఏఆర్ డైరీ నెయ్యి సరఫరా చేయలేదని తేలింది. మరి ఏం జరిగింది అంటే.. నెయ్యి ని ఉత్తరాఖండ్ రూర్కీలోని బోలేబాబ డైరీ నుంచి కొనుగోలు చేసి తిరుపతి జిల్లా లోని వైష్ణవి డైరీకి తరలించారు. అక్కడ ఏఆర్ డైరీ సీల్ వేసి టీటీడీకి సరఫరా చేశారు. ఈ విషయం దర్యాప్తులో తేలడంతో సిట్ అధికారులు నెల్లూరులోని ఏసీబీ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. అసలు శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగం గురించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తొలుత ప్రకటించారు. ఒక సభలో ఆయన జగన్ ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగం జరిగిందని ప్రకటించారు. హిందువులు ఆరాధ్యదైవం అయిన తిరుమల వేంకటేశ్వరస్వామి. ఈ శ్రీవారి దర్శన భాగ్యం అదృష్టంగా భక్తులు భావిస్తారు. అంతే అదృష్టంగా తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని స్వీకరిస్తారు. అందుకే స్వామి వారి లడ్డూ ప్రసాదం భక్తులకు అత్యంత ప్రీతిపాత్రం అయ్యింది. స్వామి వారి దర్శనం లేకపోయినా లడ్డూ ప్రసాదం లభిస్తే స్వామి వారి దయ ఉన్నట్లేనని భావిస్తారు. అలాంటి ప్రసాదం అపవిత్రం చేస్తూ జగన్ హయాంలో లడ్డూ ప్రసాదానికి వినియోగించే నెయ్యి కల్తీ అయిందన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సభా ముఖంగా ప్రకటించారు. చంద్రబాబు ప్రకటన అప్పట్లో సంచలనం సృష్టించింది. తెలుగుదశం కూటమి పార్టీలూ, వైసీపీల మధ్య మాటల యుద్ధమే జరిగింది. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి అంశంపై దర్యాప్తునకు సిట్ ఏర్పాటు చేసింది.అయితే ఈ కేసులో సిట్ దర్యాప్తుపై సందేహాలు వ్యక్తమౌతూ దాఖలైన పిటిషన్ ను విచారణకు స్వీకరించి.. ప్రత్యేక దర్యాప్తు బృందం సీబీఐ ఆధ్వర్యంలో జరగాల్సిందేనని ఆదేశించిన సుప్రీం కోర్టు కొత్త సిట్ ను ఏర్పాటు చేసింది. ఇప్పుడా ప్రత్యేక సిట్ ఏసీబీ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసింది. సిట్ దాఖలు చేసిన ఛార్జ్ షీట్ లో 12 మంది పేర్లు ఉన్నాయని చెబుతున్నారు. ఏ1 గా ఏఆర్ డైరీ, ఏ2 గా ఆ సంస్థ ఎండీ రాజు రాజశేఖరన్, ఏ3గా పొమిల్ జైన్, ఏ4గా విపిన్ జైన్, ఏ5 అపూర్వ చవాడాలను చేర్చింది. ఈ ఆరుగురినీ సిట్ పలుమార్లు విచారించింది. సిట్ అరెస్ చేసి పలు దఫాలు విచారణ చేశారు. ఏ6 బోలేబాబ డైరీ, ఏ7 వైష్ణవి డైరీని చేర్చారు. ఏ8 వైష్ణవి డైరీ ప్లాంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ షబిల్ కలీముల్లాఖాన్ తో పాటు టీటీడీ ప్రొక్యూర్ మెంట్ ఉద్యోగి, బోలేబాబ సీజీఎం, నెయ్యి ముడిపదార్థాలు సరఫరా చేసే వారిని ఛార్జ్ షీట్ లో పొందుపరిచారు. త్వరలో మరింత మందిని విచారణ చేసే అవకాశం ఉంది.

## వైజాగ్ లో హెూం స్టే

విశాఖపట్నం వచ్చే పర్యాటకులకు హెూమ్ స్టే సౌకర్యాన్ని కల్పించాలని అధికారులు నిర్ణయించారు. కనీసం ఒక గది నుంచి ఆరు గదుల వరకూ అన్ని వసతులతో పర్యాటకులకు అందించగలిగేవారు రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చని పిలుపునిచ్చారు.

విశాఖపట్నం వచ్చే పర్యాటకులకు 'ఇంటిలో ఆతిథ్యం' ఇవ్వాలనుకునేవారు రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని పర్యాటక శాఖ అధికారులు పిలుపునిచ్చారు. ఎవరికైనా సొంత ఇల్లు/విల్లా/అపార్టుమెంట్ ఫ్లాట్ ఉండి, వాటిని పర్యాటకులకు రోజువారీ పద్ధతిలో అద్దెకు ఇవ్వడానికి ఆసక్తి ఉంటే పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా పర్యాటక శాఖాధికారిణి జె.మాధవి సూచించారు. పర్యాటకులకు అన్ని ప్రాంతాల్లోను హెూటళ్లలో గదులు లభించవు. అలాగే తినడానికి ఆహారం కూడా దొరకదు. చాలామంది పర్యాటకులు స్థానికంగా లభించే ఆహార పదార్థాలను రుచి చూడాలనుకుంటారు. అక్కడి మనుషులతో మాట్లాడి, సంస్కృతీ సంప్రదాయాలు, ఆహారపు అలవాట్లు, దుస్తులు, స్థానిక కళల గురించి తెలుసుకోవాలనుకుంటారు. ఇవన్నీ సాధారణ హెూటళ్లలో లభించవు. అటువంటి అభిరుచి కలిగిన వారికి స్థానిక విధానంలో 'వసతి సౌకర్యాలు' కల్పించడాన్ని 'హెూమ్ స్టే'గా వ్యవహరిస్తున్నారు.కేరళతో పాటు కశ్మీర్, పంజాబ్ వంటి రాష్ట్రాలతో పాటు మలేషియా వంటి దేశాల్లో, గిరిజన ప్రాంతాల్లో ఈ హెూమ్ స్టే బాగా ఆదరణ పొందింది. దీనివల్ల స్థానికులకు కూడా ఉపాధి లభిస్తోంది. వారి సంస్కృతి, సంప్రదాయాలకు ప్రచారం పెరుగుతోంది. ప్రభుత్వాలపై ఒత్తిడి తగ్గుతోంది. రాష్ట్రాలకు వచ్చే పర్యాటకులకు అవసమైనన్ని గదులు పర్యాటక, ప్రైవేటు సంస్థలు సమకూర్చలేకపోతున్నాయి. ఈ హెూమ్ స్టే వల్ల పర్యాటకంగా డిమాండ్ ఉన్న ప్రాంతాల్లో స్థానికులే వారి గృహాలను అందంగా అలంకరించి, వాణిజ్య ధరల కంటే తక్కువకే వసతి కల్పించడం, ఇంట్లో వండిన ఆహార పదార్థాలను ఆప్యాయంగా వడ్డించడం వల్ల పర్యాటకుల సంతృప్తి శాతం పెరుగుతోంది.రాష్ట్ర ప్రభుత్వం దీనిని నూతన పర్యాటక పాలసీలో చేర్చింది. కనీసం ఒక గది నుంచి ఆరు గదుల వరకు అన్ని వసతులతో పర్యాటకులకు అందించగలిగేవారు పేర్లు నమోదు చేయించుకోవాలని పిలుపునిచ్చింది. ఆంధ్రప్రదేశ్ పర్యాటక ప్రాధికార సంస్థ (ఏపీటీఏ) వెబ్‌సైట్‌లో ఎవరికి వారే వివరాలు నమోదు చేసుకోవచ్చు. ఇతర వివరాలకు 0891-2754716 నంబరులో సంప్రతించాలని జె.మాధవి సూచించారు. కొద్ది రోజులు గడిచాక ఆసక్తి కలిగిన వారిని పిలిచి అవగాహన సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. విధి విధానాలు తెలియజేస్తామని, పర్యాటకులే నేరుగా ఎవరికి ఎక్కడ నచ్చితే అక్కడి హెూమ్ స్టేను ఎంపిక చేసుకుంటారని వివరించారు.

## మహారాజ్ గంజ్ లో అగ్ని ప్రమాదం

అఫ్జల్గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మహారాజ్ గంజ్ లో గోల్ మసీదు సమీపంలో ఓ భవనంలో అగ్నిప్రమాదం సంభవించింది. మూడో అంతస్తులో మొదలైన మంటలు ఒక్కసారిగా ఎగసిపడ్డాయి. మూడో అంతస్తులో చిక్కుకున్న వారిని అగ్నిమాపక సిబ్బంది సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. ఆరు ఫైర్ ఇంజన్లతో మంటలు అదుపులోకి తెచ్చారు అగ్నిమాపక సిబ్బంది. కింద ఉన్న షాపు లలోకి మంటలు వ్యాపించకుండా మంటలను ఆర్పారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## రేషన్ బియ్యం పట్టివేత

ధర్మారం మండలం ఎర్రగుట్టపల్లి వద్ద లారీలో అక్రమంగా తరలిస్తున్న 211 క్వింటాళ్ల రేషన్ సన్నబియ్యాన్ని సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకున్నారు. మంచిర్యాల జిల్లా లక్షెట్టి పేట నుంచి హుజురాబాద్ కు తరలిస్తుండగా పట్టుకున్నారు. లక్షెట్టిపేటకు చెందిన సంపత్, ఉమామహేశ్వర్ పై కేసు నమోదు చేసారు. లారీ తోపాటు రేషన్ బియ్యాన్ని సీజ్ చేసి డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నారు.

### సంగారెడ్డి, మెదక్ జిల్లాలో భారీ వర్షాలు

## పలు చోట్ల ధాన్యం నీటిపాలు

**సంగారెడ్డి:** ఉమ్మడి మెదక్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం సాయంత్రం నుంచి ఎడతెరిపి లేకుండా వాన కురుస్తోంది. రాష్ట్రంలోనే అత్యధిక వర్షపాతం సంగారెడ్డి జిల్లాలో నమోదు అయింది. సంగారెడ్డి జిల్లా కోహిర్ 9.5, పుల్కాల్ 7.5, లక్ష్మి సాగర్ లో 5.5 సెం. మీ వర్షపాతం నమోదుఅయింది. మెదక్ జిల్లా టేక్మాల్ 8.4, లింగంపల్లిలో 3.8 సెం. మీ వాన కురిసింది. భారీ వర్షాలతో ధాన్యం తడిసి ముద్దవుతోంది. జోగిపేట, మెదక్, తూప్రాన్ ప్రాంతంలో ధాన్యం తడిసింది.

## పల్లప్రోలు గ్రామం లో మల్లికార్జున రెడ్డి అనే వ్యక్తి అనుమానస్పద మృతి

**ఆస్తి వివాదంలో తమ్ముడే హత్య చేసి ఉంటారని కుటుంబసభ్యుల అనుమానం**

**నెల్లూరు:** నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పల్లప్రోలు గ్రామం గోపాలపురం లో దారుణం చోటు చేసుకుంది. గ్రామంలోని పోలం వద్ద మల్లికార్జున రెడ్డి అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉన్నారు. సాయంత్రం ఇంటి నుంచి బయటికి వెళ్ళిన మల్లికార్జున రెడ్డి రాత్రి 8 అయిన ఇంటికి రాకపోవడంతో అతని భార్య వెతుక్కుంటూ పొలం వద్దకు వెళ్ళింది. పొలం వద్ద ఆయన భర్త విగత జీవిగా పడి ఉన్నారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

## చినబాబు చేతిలోనే..

ఈ నెలలో మంత్రి నారా లోకేశ్ కు కీలక పదవి లభించనుంది. పార్టీ నేతల డిమాండ్ కు చంద్రబాబు ఓకే చెప్పినట్లు తెలిసింది. ఈ నెలలో టీడీపీ మహానాడు జరగనుంది. కడప జిల్లాలో నిర్వహించనున్న ఈ మహానాడులో అనేక ప్రశ్నలకు సమాధానం చెప్పనుంది. ఇప్పటి వరకూ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న నారా లోకేశ్ అంతకంటే కీలకమైన పదవిని చేపట్టబోతున్నారన్న టాక్ పార్టీలో వినపడుతుంది. కార్యకర్తలు కూడా నారా లోకేశ్ నాయకత్వం కావాలని బలంగా కోరుకుంటుండటంతో ఈ మేరకు లోకేశ్ కు కీలకమైన పదవి కట్టబెట్టే అవకాశముందని తెలిసింది. ఇందుకోసం ఇప్పటికే కొందరు నేతలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి కూడా తీసుకెళ్లారు. ఆయన నుంచి ఇంకా గ్రీన్ సిగ్నల్ రాకపోయినా ఖచ్చితంగా అంగీకరిస్తారన్న నమ్మకంతో పసుపు పార్టీ నేతలున్నారు. ఈరోజు జరిగే పొలిట్ బ్యూరో సమావేశంలో లోకేశ్ పదవి పై చర్చించనున్నారు.

**పార్టీల్నోరీ, ప్రభుత్వంలోనూ,**

ఎవరు అవునన్నా.. కాదన్నా నారా లోకేశ్ ఇప్పుడు పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ కీలకం. ఆయన తన ముద్రను అన్ని రకాలుగా చూపించుకుంటున్నారు. దీంతో పాటు కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటున్నారు. నారా లోకేశ్ ఈ తరం నాయకుడు కావడంతో పాటు యూత్ కు కనెక్ట్ కావడంతో ఆయన ఇమేజ్ ను మరింత పార్టీ పరంగా పెంచాలన్న ప్రయత్నంలో పార్టీ నేతలున్నారు. చంద్రబాబు నాయుడు కూడా ముఖ్యమంత్రిగా బాధ్యతలను నిర్వహిస్తూ ఇటు పార్టీ కార్యక్రమాలను చక్కబెట్టలేకపోతున్నారు. చంద్రబాబు కూడా వీలయినంత వరకూ జిల్లాల పర్యటనకు వెళ్లినప్పుడు నియోజకవర్గాల్లోనూ ముఖ్య కార్యకర్తలతో సమావేశమవుతున్నప్పటికీ లోకేశ్ అయితే బాగుంటుందన్న సూచనలు బలంగా వినిపిస్తున్నాయి. పొలిట్ బ్యూరోతో పాటు పార్టీలోనూ యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తున్నారు. సీనియర్లకు మాత్రం సలహాలు, సూచనలు అందించేలా ప్రత్యేక వింగ్ ఏర్పాటు చేయనున్నారు.

**ఉప ముఖ్యమంత్రి పదవి విషయంలో...**

అయితే మొన్నటి వరకూ ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలంటూ డిమాండ్లు బాగానే వినిపించాయి. అయితే ఆ సౌండ్ ను మాత్రం చంద్రబాబు సమర్థవంతంగా కొంత అణిచి వేయగలిగారు. కొందరు ఒక అడుగుముందుకు వేసి కాబోయే ముఖ్యమంత్రి అని సంబోధించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేత చీవాట్లు కూడా తిన్నారు. అయితే పార్టీలో భవిష్యత్ అంతా లోకేశ్ దే ఉంటుందని భావించిన నేతలు ఏ మాత్రం వెనక్కు తగ్గడం లేదు. డిప్యూటీ సీఎం అంటే కొన్నిఆటంకాలు ఉండవచ్చని, కానీ పార్టీ విషయంలో మాత్రం లోకేశ్ కు మరింత ప్రాధాన్యత ఇవ్వాల్సిందేనని అంటున్నారు. నిత్యంకార్యకర్తలకు అందుబాటులో ఉండే లోకేశ్ కు కీలక పదవి ఇస్తేనే పార్టీ మరింత బలోపేతమవుతుందని చంద్రబాబు చెవిలో మరీ చెప్పే వారి సంఖ్య ఎక్కువవుతుంది.

**పార్టీ పగ్గాలు...**

మహానాడులో పార్టీ పగ్గాలు ఇక లోకేశ్ చేతికి అందేలా పదవిని రెడీ చేస్తున్నారట. ఇప్పటికే పార్టీ అంతా లోకేశ్ కనుసన్నల్లోనే నడుస్తుంది. అయితే అధికారికంగా దానికి ముద్ర పడాలంటే కీలకమైన పదవి అప్పగించాలన్న డిమాండ్ ఊపందుకోవడంతో పాటు లోకేశ్ అయితేనే కార్యకర్తలు కూడా హ్యాపీగా ఫీలవుతారన్న అభిప్రాయం పార్టీలో బలంగా వినిపిస్తుంది. అందుకే కడప జిల్లాలో ఈ నెలలో జరిగే మహానాడులో లోకేశ్ కు కీలక పదవిని అప్పగించే యోచనలో చంద్రబాబు కూడా ఉన్నట్లు తెలిసింది. దీంతో ఇక అధికారికంగా లోకేశ్ పార్టీలో మరింత కీలకంగా నిర్ణయాత్మక శక్తిగా చినబాబు మారనున్నారన్నది పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తుంది. ఈరోజు జరిగే పొలిట్ బ్యూరో సమావేశంలో దీనిపై చర్చించి ఆమోద ముద్ర వేసే అవకాశాలున్నాయి.

# జ్వరాలు, జలుబు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏంటీ



వర్షాకాలం వచ్చేసింది. ఇప్పుడిప్పుడే చిన్న జల్లులు కాస్తా.. వర్షాలుగా మారుతున్నారు. ఈ కాలంలో రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది. వాతావరణంలో మార్పులు కూడా రావచ్చు. ఫ్లూ, దగ్గు, జలుబు లాంటి ఇతర వైరల్ ఇన్‌ఫెక్షన్లు రాకుండా వర్షాకాలంలో అదనపు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. వాటిని నివారించేందుకు చిట్కాలు కూడా చాలానే ఉన్నాయి. వైరల్ ఇన్ఫెక్షన్లు, గొంతునొప్పి, దగ్గు, జలుబు మినహా దాదాపు ప్రతిదీ రుతుపవనాల్లో ఆహ్లాదకరంగా ఉంటుంది. వేడి, తాజా అనుభూతి నుంచి ఉపశమనంతో పాటు, రుతుపవనాలు ఈ వ్యాధులకు కారణమయ్యే చాలా సూక్ష్మజీవులను కూడా తీసుకువస్తాయి. వైరల్ జ్వరం అంటువ్యాధి, జ్వరం, సాధారణ ఫ్లూ, కడుపు సమస్యలు, స్వైన్ ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్లకు ఈ కాలం మరింత దోహదం చేస్తుంది. వైరల్ ఇన్ఫెక్షన్ అత్యంత సాధారణ లక్షణం జ్వరం. జ్వరం అనేది సాధారణంగా మీ శరీరం ఒక రకమైన బ్యాక్టీరియా లేదా వైరల్ ఇన్ఫెక్షన్‌తో పోరాడటానికి ప్రయత్నిస్తున్నదనే సంకేతం. ఈ వర్షాకాలంలో వైరల్ ఇన్ఫెక్షన్‌లను అరికట్టడంలో సహాయపడే కొన్ని ప్రభావవంతమైన చిట్కాలేంటో ఇప్పుడు చూద్దాం.

**1. పరిశుభ్రత**

సరైన పరిశుభ్రత పాటించడం వల్ల వర్షాకాలంలో వైరల్ ఇన్ఫెక్షన్లను నివారించవచ్చు. భోజనానికి ముందు, తర్వాత, తుమ్ములు, దగ్గు, పెంపుడు జంతువులు, తోట పని, వాష్‌రూమ్‌ని ఉపయోగించడం లాంటి పనులు చేయడం సాధారణమైన విషయమే. కాబట్టి తినే ముందు, తర్వాత మీ చేతులను కడుక్కోవడం మర్చిపోకండి. అలాగే, బ్యాక్టీరియా వ్యాప్తి చెందకుండా ఉండటానికి మీరు మీ గాయాలు కాకుండా చూసుకోండి.

**2. ఇంట్లో వండిన ఆహారాన్ని తినండి**

మీరు తినే ఆహారమే,, మీకు వైరస్‌లు, ఇన్‌ఫెక్షన్‌లను కలిగిస్తుందన్న విషయం మర్చిపోకండి. వర్షాకాలంలో మీ రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాన్ని తినడం మంచిది. ఈ కాలంలో బయటి ఆహారాన్ని తినడం మానుకోండి. ఇది చాలా సూక్ష్మక్రిములు సంతానోత్పత్తి చేయడంతో అపరిశుభ్ర వాతావరణంలో ఉండిపోయే అవకాశం ఉంది. వర్షాకాలంలో కట్ చేసిన పండ్లు, కూరగాయలను తినకుండా ఉండాలని కూడా సలహా ఇస్తారు.

**3. హైడ్రేటెడ్ గా ఉండండి**

మిమ్మల్ని మీరు బాగా హైడ్రేటెడ్ గా ఉంచుకోవడం అనేది మెరుగైన ఆరోగ్యానికి ఉత్తమ చిట్కా. ఇది ఎల్లప్పుడూ మీకు అనుకూలంగా పని చేస్తుంది. ఇది మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. అంతే కాకుండా ఇది వ్యాధులు రాకుండా చేస్తుంది, బరువు తగ్గడానికి సహాయం చేయడంతో పాటు, హైడ్రేటెడ్ గా ఉండడం వల్ల జెర్మ్స్, ఇన్ఫెక్షన్‌లతో పోరాడడంలో సహాయపడుతుంది.

**4. బాగా నిద్రపోండి**

ఆరోగ్యకరమైన రోగనిరోధక శక్తికి మంచి రాత్రి నిద్ర ముఖ్యం. నిద్రను కోల్పోవడం లేదా రోజుకు ఆరు గంటల కంటే తక్కువ నిద్రపోవడం వల్ల నిద్ర లేమికి దారి తీయవచ్చు. తద్వారా మీరు అలసిపోయినట్లు, అలసటతో ఉంటారు. ఇది మీ శరీరాన్ని బలహీనంగా చేస్తుంది. అంటువ్యాధులు, వైరల్ ఫీవర్‌ను అంటుకునే అవకాశం కూడా చాలా ఉంటుంది.

**5. కలుషితమైన నీటికి దూరంగా ఉండండి**

హైడ్రేటెడ్‌గా ఉండటం ఎంత ముఖ్యమో, నీరు స్వచ్ఛంగా, శుభ్రంగా ఉండేలా చూసుకోవడం కూడా చాలా ముఖ్యం.

**6. వంట చేయడానికి ముందు పండ్లు, కూరగాయలను కడగాలి**

సీజన్‌తో సంబంధం లేకుండా ఇది ఎప్పుడూ పాటించాల్సిన ఒక ముఖ్యమైన చిట్కా. వంట చేయడానికి ముందు, కూరగాయలు, పండ్లను బాగా కడగాలి. పండ్లు, కూరగాయలు మీ దగ్గరకు వచ్చే కన్నా ముందు, అవి దుమ్ము, ధూళి, హానికరమైన బ్యాక్టీరియాకు గురవుతాయి. ఇవి వైరల్ జ్వరం, ఇన్ఫెక్షన్‌లను కలిగిస్తాయి.

**7. జలుబు లేదా జ్వరంతో బాధపడుతున్నప్పుడు పంచుకోవడం మానుకోండి**

పైన చెప్పినట్లుగా, వైరల్ జ్వరం అంటువ్యాధి. మీరు ఇప్పటికే ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్నట్లయితే లేదా జలుబు లేదా దగ్గుతో బాధపడుతుంటే, మీ ఆహారం, పానీయాలను ఎవరితోనూ పంచుకోవద్దు. వ్యాధి సోకిన వ్యక్తి నుంచి ఆరోగ్యకరమైన వ్యక్తిగా మారడానికి కొన్ని సూక్ష్మక్రిములు మాత్రమే అవసరం.

**8. నివారణ కంటే నివారణ ఉత్తమం**

వర్షాకాలంలో మిమ్మల్ని మీరు రక్షించుకోండి. వేడి సూప్‌లు, పులియబెట్టిన ఆహారాలు, ఎండిన పండ్లు, గింజలు, ఆకు పచ్చని కూరగాయలు వంటి కొన్ని రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాలతో మిమ్మల్ని మీరు ఆరోగ్యంగా ఉంచుకోండి. ఫ్లూ వ్యాక్సిన్‌ని పొందండి. మీ చుట్టూ ఉన్న ఇతరులను కూడా అదే విధంగా చేయమని ప్రోత్సహించండి.

# బరువు తగ్గాలి... లేకపోతే ఎన్ని సమస్యలో!

**200 కోట్లకు చేరువలో అధికబరువుతో బాధపడుతున్న వారి సంఖ్య**

**650 మిలియన్ల మంది ఊబకాయులే!**

**హార్ట్ డిసీజ్ లు, క్యాన్సర్లకు అధికబరువుతో లింకు**

**ఊబకాయులను వెంటాడే మధుమేహం!**



ఒబేసిటీ... అదే స్థూలకాయం! ప్రపంచవ్యాప్తంగా అనేకమందిని వేధిస్తున్న సమస్య. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) గణాంకాల ప్రకారం 2016 నాటికి ప్రపంచంలో 1.9 బిలియన్ల మంది అధిక బరువుతో బాధపడుతున్నారు. 2021 గణాంకాల ప్రకారం వారిలో 650 మిలియన్ల మంది ఊబకాయులేనట. 18 అంతకంటే ఎక్కువ వయసున్న వారిలో అధికబరువు, ఊబకాయంతో బాధపడుతున్నవారిని పరిగణనలోకి తీసుకుని డబ్ల్యూహెచ్ఓ ఈ నివేదిక రూపొందించింది. ఊబకాయం నివారణ, ఊబకాయులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆరోగ్య సంస్థ తాజాగా కార్యాచరణ రూపొందింది. బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ) 30 పాయింట్లు దాటితే వారిని ఊబకాయులుగా పరిగణిస్తారు. బీఎంఐ 25 పాయింట్ల నుంచి 30 పాయింట్ల మధ్య ఉంటే వారిని అధిక బరువుతో బాధపడుతున్నవారిగా భావిస్తారు. ఒబేసిటి బాధితులు బయటకు కనిపించని జబ్బుల బారినపడే ముప్పు అధికం అని డబ్ల్యూహెచ్ఓ పేర్కొంది. ఊబకాయం వల్ల శరీరంలోని అవయవాలు, కీలక వ్యవస్థలు ప్రభావితం అవుతాయి. ముఖ్యంగా, గుండెను ఇది బాగా దెబ్బతీస్తుందట. 2012లో చోటు చేసుకున్న హృద్రోగ, స్ట్రోక్ మరణాల్లో అత్యధికులు ఒబేసిటీతో బాధపడుతున్నవారేనని వెల్లడైంది. అధిక బీఎంఐ కలిగివున్న వారిలో కార్డియోవాస్కులార్ వ్యాధులు గుట్టుచప్పుడు కాకుండా పెరిగిపోతున్నట్టు గుర్తించారు. అంతేకాదు, ఈ ఒబేసిటీ రక్తంలో చక్కెర స్థాయిలను కూడా ప్రభావితం చేస్తుంది. ఇది జీవక్రియలను అస్తవ్యస్తం చేయడం వల్ల మధుమేహం బారినపడే అవకాశాలు అత్యధికంగా ఉంటాయి. నడుం చుట్టూ ఉండే అదనపు కొవ్వు కారణంగా శరీరం ఇన్సులిన్ కు స్పందించే సామర్థ్యాన్ని కోల్పోతుంది. దాంతో కొవ్వులను, కార్బోహైడ్రేట్లను ప్రాసెస్ చేసే శక్తి తగ్గిపోతుంది. తద్వారా రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగిపోతాయి.

అంతేకాదు, అధిక బరువు, ఊబకాయం వల్ల శరీరంలోని ఎముకలు, కీళ్లపై అధిక భారం పడుతుంది. ఒబేసిటీ ఉన్నవారు ఆస్టియో ఆర్థ్రయిటిస్ బారినపడే అవకాశాలు ఎక్కువ. ముఖ్యంగా, ఒబేసిటీ వల్ల అనేక శరీర భాగాల్లో క్యాన్సర్ కారక కణజాలం పెరుగుతుంది. ఐసోఫేగస్, పేంక్రియాస్, పెద్ద పేగు, పురీషనాళం, రొమ్ము, కిడ్నీ, గాల్ బ్లాడర్, గర్భకోశ క్యాన్సర్లకు ఒబేసిటీకి సంబంధం ఉన్నట్టు అనేక పరిశోధనల్లో వెల్లడైంది. అటు, మహిళల్లో గర్భధారణ, ప్రసవం తదితర అంశాలను కూడా ఊబకాయం ప్రభావితం చేస్తుంది. గర్భం నిలవకపోవడం, గర్భవతుల్లో కనిపించే మధుమేహం, ప్రీఎక్లాంప్సియా వంటి దుష్పరిణామాలు కలుగుతాయి. అధికబరువు, ఒబేసిటీ బాధితులు శ్వాస సంబంధ సమస్యలతోనూ బాధపడుతుంటారు. వీరిలో పేరుకుపోయిన కొవ్వులు హృదయ కుహరం సరళతను తగ్గిస్తాయి. ఊపిరితిత్తులకు అనుసంధానమైన శ్వాసనాళాలను కుచించుకుపోయేలా చేస్తాయి. ఊబకాయం తగ్గించుకోవడానికి సరైన ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం సులువైన మార్గాలు. చక్కెర, కొవ్వు ఉంటే ఆహారం పరిమితంగా తీసుకోవాల్సి ఉంటుంది. పప్పుధాన్యాలు, తృణధాన్యాలు, శుద్ధి చేయని ఆహార పదార్థాలు, ప్యాకేజ్డ్ ఫుడ్ కు దూరంగా ఉండాలి.

# అప్పటికీ ఇప్పటికీ అమ్మడు అదే డిమాండ్..!



వారానికో సినిమా రిలీజ్ అవుతుంది. అందులో నటించేందుకు హీరోయిన్స్ వస్తున్నారు. కానీ వారిలో సక్సెస్ అయ్యే హీరోయిన్స్ మాత్రం చాలా తక్కువ. అలాంటి పరిశ్రమలో తమకంటూ ఒక స్టార్ స్టేటస్ తెచ్చుకుని మెప్పించడం అంటే మామూలు విషయం కాదు. అంతేకాదు ఆ స్టార్ డం ని దశాబ్దాలుగా కొనసాగించడం మరీ కష్టం. అలా స్టార్స్ కి ఏమాత్రం తగ్గని విధంగా తన సత్తా చాటుతూ హీరోయిన్స్ లో చాలా ప్రత్యేకంగా ఉంటుంది కోలీవుడ్ స్టార్ హీరోయిన్ నయనతార. ఓ పక్క కమర్షియల్ సినిమాల్లో నటిస్తూనే మరోపక్క ఫిమేల్ సెంట్రిక్ సినిమాలతో అదరగొట్టేస్తుంది. కోలీవుడ్ లో ఒకదశలో నయనతార సినిమా వస్తుంది అంటే స్టార్ హీరోలు కూడా భయపడే పరిస్థితి వచ్చింది. ఐతే తమిళ్ తో పాటు తెలుగులో కూడా నయనతార సినిమాలు చేస్తూ వచ్చింది. తెలుగులో స్టార్ హీరోలతో నటిస్తూ అదరగొట్టేస్తుంది. ఐతే కొన్నాళ్లుగా తమిళ సినిమాలకే పరిమితమైంది నయనతార. ఈమధ్యనే బాలీవుడ్ లో కూడా తన మార్క్ చూపించే ప్రయత్నం చేసింది. షారుఖ్ ఖాన్ జవాన్ లో నటించి బీ టౌన్ ఆడియన్స్ ని మెప్పించింది నయనతార. ఇక ఈమధ్యలోనే ఒక తెలుగు సినిమా కోసం నయనతారని కలిశారట మేకర్స్. అనిల్ రావిపూడి డైరెక్షన్ లో చిరంజీవి చేస్తున్న సినిమాలో హీరోయిన్ గా నయన్ ని తీసుకునే ప్లాన్ లో ఉన్నారట. చిరుతో ఆల్రెడీ సైరా నరసింహా రెడ్డి, గాడ్ ఫాదర్ సినిమాల్లో నటించింది నయనతార. ఇప్పుడు అనిల్ తో చేసే సినిమాలో కూడా నయన్ నటిస్తుందని టాక్. ఐతే ఈ సినిమాలో నటించేందుకు గాను అమ్మడు 18 కోట్ల దాకా డిమాండ్ చేస్తుందని తెలుస్తుంది. రెమ్యునరేషన్ విషయంలో ఎలాంటి కాంప్రమైజ్ అవ్వని నయన్ అంత ఇస్తేనే సినిమా చేస్తానని అంటుందట. ఐతే నయన్ ఉంటే సినిమాకు మంచి బజ్ వస్తుందని ఆమెతో చర్చిస్తున్నారని తెలుస్తుంది. మెగా మూవీలో నయన్ కన్ఫర్మ్ అయితే తప్పకుండా సినిమాకు ప్లస్ అవుతుందని చెప్పొచ్చు. చిరుతో నయనతార నటించడం గురించి త్వరలోనే అఫీషియల్ అప్డేట్ వస్తుంది. ఈ సినిమాను 2026 సంక్రాంతికి రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారని తెలుస్తుంది. సంక్రాంతికి వస్తున్నాం తో 300 కోట్లు కొట్టిన అనిల్ రావిపూడి డైరెక్షన్ లో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న ఈ సినిమా ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో చూడాలి.



**ఆమె లేటెస్ట్ లుక్‌లో అనసూయను అభిమానులు పర్ఫెక్ట్ "బంగాలీర్ చూరి" అని పిలుస్తారు**

**సుప్రీత నాయుడు చిత్రం-పర్ఫెక్ట్ మూమెంట్**



# కుబేరా.. రిలీజ్ కు ముందే సేఫ్ జోన్ లో..



కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్, టాలీవుడ్ కింగ్ నాగార్జున కాంబినేషన్ లో కుబేరా మూవీ రూపొందుతున్న విషయం తెలిసిందే. శేఖర్ కమ్ముల దర్శకత్వం వహిస్తున్న ఆ మూవీ షూటింగ్ ఇప్పటికే కంప్లీట్ అయింది. ప్రస్తుతం మేకర్స్ పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుతున్నారు. ఇప్పటికే అనౌన్స్ చేసిన జూన్ 20న విడుదల చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నారు. అయితే పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా లాస్ట్ కు వచ్చినట్లు తెలుస్తోంది. ఎడిటింగ్ కంప్లీట్ అయ్యాక ఫైనల్ కాపీని మేకర్స్ సిద్ధం చేయనున్నారని సమాచారం. ఆ తర్వాత దేవి శ్రీ ప్రసాద్ రీ రికార్డింగ్ చేయనున్నారట. అదే సమయంలో సినిమాపై ఆడియన్స్ లో ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయి. సూపర్ హిట్ కచ్చితంగా అవుతుందని అంతా ఎక్స్పెక్ట్ చేస్తున్నారు.ఇప్పటి వరకు మేకర్స్ రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్.. పాజిటివ్ బజ్ క్రియేట్ చేసింది. రీసెంట్ గా మేకర్స్ విడుదల చేసిన పోయిరా మామ లిరికల్ సాంగ్ సోషల్ మీడియాలో దూసుకుపోతోంది. స్టార్టింగ్ లో కాస్త స్లోగా అనిపించినా.. ఇప్పుడు మెల్లగా ఎక్కేస్తోంది. మరిన్ని సాంగ్స్ ను త్వరలోనే మేకర్స్ రిలీజ్ చేయనున్నారు.అయితే మూవీ బడ్జెట్ అనుకున్న దానికన్నా ఎక్కువే అయినట్లు ఇప్పుడు టాక్ వినిపిస్తోంది. క్యాస్టింగ్ పారితోషికాలు, షూటింగ్ వ్యయాలు.. అలా వివిధ విషయాల్లో లెక్కలు చేంజ్ అయ్యాయని సమాచారం. మొత్తం కలిపి రూ.100 కోట్లు అయ్యి ఉండొచ్చని వినికిడి. కొద్ది రోజుల క్రితం ప్రీ రిలీజ్ బిజినెస్ స్టార్ట్ అయినట్లు తెలుస్తోంది.ఇప్పటికే బడ్జెట్ లో 30 శాతం వచ్చేసిందట. హిందీ డబ్బింగ్, డిజిటల్, ఓటీటీ, ఆడియో డీల్స్ నుంచి పెట్టుబడిలో మేకర్స్ 30 శాతం రాబట్టినట్లు తెలుస్తోంది. తెలుగు, తమిళ థియేట్రికల్ రైట్స్ డీల్స్ ఖరారు అవ్వలేదట. అయితే వాటికోసం పలు సంస్థలు పోటీ పడుతున్నాయని వినికిడి. ఏదేమైనా రిలీజ్ కు ముందే మూవీ.. సేఫ్ జోన్ లో ఉందని ప్రచారం జరుగుతోంది. పెట్టుబడి విషయంలో ఎలాంటి డోకా లేదని టాక్.ఇక మూవీ విషయానికొస్తే.. నేషనల్ క్రష్ రష్మిక మందన్న ఫిమేల్ లీడ్ రోల్ లో కనిపించనున్నారు. ఇప్పటికే ఆమె లుక్స్ ను మేకర్స్ రివీల్ చేశారు. జిమ్ సెర్బ్, దలీప్ తహిల్ తదితరులు ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. అమిగోస్ క్రియేషన్స్ పై సునీల్ నారంగ్, పుష్కర్ రామ్మోహన్ రావు నిర్మిస్తున్నారు. మరి పాన్ ఇండియా లెవెల్ లో రిలీజ్ కానున్న కుబేరా ఎలా ఉంటుందో వేచి చూడాలి.